రామకృష్ణయ్య, పొన్నేరి

దేవాంగ సంఘప్రబోధము

మదరాసు, 1925

Record no. 513

Rāmakṛṣṇayya, Ponnēri

Dēvāṅga saṅghaprabōdhamu

Madarāsu, 1925

Record no. 513

Bibliographic Record Target

రామకృష్ణయ్య, పొన్నేరి.
దేవాంగ సంఘప్రబోధము / పొన్నేరి రామకృష్ణయ్య విరచితము.- మదరాసు : శ్రీవైఖానస ముద్రాక్షరశాల, 1925.
12, 48 p. ; 19 cm.
Record no. 513

Rāmakṛṣṇayya, Ponnēri.
Dēvāṅga saṅghaprabōdhamu / Ponnēri Rāmakṛṣṇayya viracitamu.- Madarāsu : Śrīvaikhānasa Mudrākṣaraśāla, 1925.
12, 48 p. ; 19 cm.
Record no. 513


శ్రీ ర స్తు.

శ్రీరామలింగ చౌడేశ్వర్యై నమః.

దే వాం గ గ్రం థ మా ల.

ప్ర థ మ కు సు మ ము.

దేవాంగ సంఘ ప్రబోధము.



శ్రీయుత, పొన్నేరి, రామకృష్ణయ్య

వి ర చి త ము.

శ్రీవైఖానస ముద్రాక్షరశాలా

ము ద్రి త ము,

1925,

రూ. 0—6—0.



పొన్నేరి, రామకృష్ణయ్య.

దేవాంగ గ్రంథముల సంపాదకుడు.

శ్రీరస్తు.

శ్రీరామలింగ చౌడేశ్వర్యై నమః.

దేవాంగ గ్రంథమాల.

ఉద్దేశ్యము.

ప్రపంచమున నన్ని మతములు, కులములతోఁబాటు మన సంఘమునందును, నూతనోజ్జీవము గలుగునటుల ప్రయత్నించు నుద్దేశ్యముతో సారస్వతాది విషయములను సంఘమునకు ప్రబోధింపనెంచి యీగ్రంథమాలా స్థాపన మాచరించితిమి.

ఇందు సంఘమునందున్నత స్థితినందిన మహాపురుషుల జీవితచరిత్రములు, సంఘ సంబంధమగు నవలలు తదనుగుణములగు నపూర్వగ్రంథరాజములు వెలువడుచుండును. గ్రంథమాలాభివృద్ధి ననుసరించి మతగ్రంథ పాఠకులకు పారితోషికాదులను గూడఁ జేయనుద్దేశించితిమి.

నిబంధనలు.

ఈగ్రంథమాలాభిమానులగు రాజపోషక, పోషకులు, వారిదయాధీన మొసగిన దానిని స్వీకరించి వారి పవిత్రనామములను ప్రతిగ్రంథమందునను ప్రకటింపఁబడును.

చందాదారులుగా చేరువారు ప్రవేశరుసుము గాని, గ్రంథములన్నియుఁ గొనవలయునను నిర్బంధముగాని లేదు.

సర్వజన సామాన్యమగు చందా నేర్పరుప బడును. పోస్టుఖర్చులు మొదలగునవి చందాదారులే భరించుకొన వలయును.

రాబోవు గ్రంథములు.

నేత పరిశ్రమ.

మిక్కిలి విపులముగ నేతపనులయందు గల సకల రహస్యములును తేటతెలుఁగున రచించి ముద్రింపఁబడుచున్నది.

కీర్తిశేషులగు

పిట్టి, మునుస్వామి శ్రేష్టిగారి

జీవిత సంగ్రహము.

రంగుల పరిశ్రమ.

కీర్తిశేషులగు

బత్తుల, అయ్యన్నగారి జీవిత చరిత్రము.

1600 వ వత్సరమునందు మిక్కిలి కీర్తిని గడించిన గొప్పదాతయొక్క చరిత్రము.

ఇట్లు,

మానేజరు:— దేవాంగ గ్రంథమాల

నెం 6 రామానుజకూటం వీధి

పాతచాకల పేట. (మదరాసు,)

విజ్ఞాపనము.

మానవ జన్మమెత్తిన ఉత్తమోత్తమ మహాపురుషులలో నేమహానుభావుడో తన ప్రశంస నంతగా చెప్పుకొనడు గాని సర్వసామాన్యులందరును తమకుఁ దాము ప్రశంశించుకొనుటయే సామాన్య ధర్మమగుటం బట్టి నేనందులకునుఁ జాలనివాడనగుటచే వారి యాచార మించుకేనియుఁ దప్పింపరామిని నాస్వీయ చరిత్రమును విజ్ఞాపన మూలముగ విపులముగ చర్చింపఁగడగినందులకు చదువరులగు నాసోదరు లెంతయును సైరించి క్షమించ గలందులకు ప్రార్థించుచున్నాడను.

సోదరీ! సోదరులారా!

నాకు యిప్పటికి రమారమి ముప్పదినాలుగు సంవత్సరములు నిండుచున్నది. నేనును సర్. పి. త్యాగరాయశ్రేష్ఠి బి. ఎ. గారి సమీపబంధువగు కీర్తిశేషులగు మత్స, కుమారస్వామిగారును 1915 సంవత్సరమున, శ్రీశైల, కాశీ, హరిద్వారయాత్రలు చేయుచున్న సందర్భమున నాకీసంఘభక్తి, సేవాభిలాషజనించినది. పిమ్మట దేశయాత్రలు ముగించి యీచెన్న నగరమునకు రమారమి ముప్పది మైళ్లు దూరమునఁ గల

నాజన్మభూమియగు మాన్యల్లూరును చేరినవెంటనే నాకుంగల సంఘసేవాభిలాష సంఘపెద్దలతోను సమకాలికులగు మిత్రుల తోడను సవినయముగ విన్నవించియును విఫలమనోరథుడ నయితిని. మఱియును స్వకుటుంబ పరిస్థితుల మార్పులచే నేనీ చెన్ననగరమున, 1916 వ సంవత్సరము నుండియే వర్తకసంబంధముగ కుటుంబయాత్రను గడపవలసిన ట్లేర్పడినది. ఇట్టి పరిస్థితులు నాసంఘసేవాభిలాష కించుక సానుకూలమగుటచే నిట్టి సంఘటన మొకవిధముగ నీశ్వరసంకల్పమని సంతసించుచు నీ చెన్ననగరమున లక్ష్మీసరస్వతుల యనుగ్రహమునుఁ బొందిన ప్రముఖులగు నాసోదరులతో నీవిషయమును వెల్లడించఁ గలిగినయెడల, నొకప్పుడు గాకపోయినను మరి యొకప్పుడైనను తుదకు నాజీవితాంతము లోపుననైనను సంఘ పురోభివృద్ధికి పునాది యేర్పడక మానదను దృఢవిశ్వాసమును గలిగి సర్వకాల సర్వావస్థల యందును నీవిషయమునుఁ గూర్చియే చింతించుచు, స్వప్నావస్థ యందునుగూడ తన్మయత్వము నందుచుంటిని. ఇట్టి నాప్రయత్నాంకురమునకు దోహదముగ శ్రీశైల పుణ్యక్షేత్రమున పరిచితులయిన పరిపూర్ణ మతాభిమాన సోదరుడగు శ్రీయుత, వినుమర్తి, వీరభద్రయ్యగారి సందర్భమున గోదావరి మండలమునకుఁ జేరిన ఉప్పాడగ్రామమునుండి నాకొక సముత్తరమును బంప గలిగినందుల కెంతయు సంతసించియు నీప్రసంగవశమున దానిని సైతమిందున బొందుపరచు

టవశ్యకర్తవ్యమని నాకుఁ దోచుటచే నిందుదహరించుచున్నాడను.

క. శ్రీకరముగ నీకరుణకు
జోకతో నిడె వందనములు ♦ సొంపుతో గనుమా
ప్రాకట పొన్నూరి వారిధి
రాకాశశి కీర్తి వినుత ♦ రామయకృష్ణా.

గీ. క్షేమమిచ్చట మీకృప ♦ చేత సఖుడ
పిల్లలును నేను తల్లియు ♦ ప్రియముతోడ
మీదు క్షేమముఁ గోరెది ♦ మిత్రవర్య
వందనము జేతు నాభక్త ♦ వరదునకును.

క. పొన్నూరి రామకృష్ణయ
గన్నాడను నీదుజాబు ♦ కడుమోదముతో
విన్నారు మిత్రులందరు
గన్నారమె యిట్టిప్రేమ ♦ కలదే యనుచున్

క. పత్రిక విషయమును భవ
న్మిత్రులకును జెప్ప వారు ♦ మిక్కిలి దయగా
మైత్రితో నెరవేతురన
పత్రిక ధన్యంబునొందె ♦ భవ్యగుణాఢ్యా.

పుచ్చల రామలింగబుధ ♦ ముఖ్యుడు నీదగు ప్రేమగోరి తా
మెచ్చుచు సంతసించి మరి ♦ మేలుగ జాబును వ్రాయు

గోరితా, వచ్చియు జెప్పినాడుమరి ♦ వాసిగనాసక సుబ్బ
రాయడుగా, హెచ్చుగ నీపు ప్రేమకును ♦ యిచ్చె నవ
స్కృతులెల్ల మిత్రమా.

గీ, అప్పుడప్పుడు నాక్షేమ ♦ మరయుకొఱకు
బంపుచుండుము చీటిని ♦ భవ్యచరిత
చిన్నిప్రాయపు యీస్నేహ ♦ కన్నెనెపుడు
బెంచుచుండుము నీదయా ♦ మృతముచిలికి

సీ. ఎన్నడు సంగ్రామ ♦ మీప్రభువులవల్ల
ముగియునోయంచును ♦ మురియుచుందు
ఎన్నడు మనజార్జి ♦ కే కష్టములు లేక
సుఖముగాంచునో యంచుఁ ♦ జూచుచుందు

ఎన్నడు నీదయాం ♦ బుధిలోనమునిగినే
తేలకుండునోయంచు ♦ గోరుచుందు
ఎన్నడు భువనేశ్వ ♦ రీపత్రి కోన్నతి
జెందునోయంచును ♦ జెలగుచుందు.

అట్టినాడెందమెన్నడు ♦ హాయిజెందు
మరల నీచీటి కొరకునే ♦ గాచియుందు
నాగభూషణు దయకునే ♦ వేచియుందు
దండమిడుదును మిత్రుల ♦ దయకు నెందు.

క. వినుమాషాఢంబున మరి
యనువుగ నామొదటిరోజు ♦ సందునవ్రాసె
వినుమరితి వీరభద్రయ
గనుమాప్రాలిదిగో తప్పు ♦ ఘటియింపకుమీ.

ఇట్టి శుభలేక యందునఁగల వాక్యామృత వీచీ పరంపరల సాదరణమున నాయత్నాంకురము సక్రమముగఁ బెరిగి శాఖోపశాఖలై ఫలోదయమున కభిముఖమగునని నేను తలంచగలుగు టతిశయోక్తి గా నేరదు. సంఘాభిమానమను భారమును శిరముననిడికొని చెన్ననగరముచేరి వర్తకప్రారంభముతో బాటు సంఘసేవా ప్రారంభమును గూడ చేయగలిగితిని. వర్తకమునకును న్యాయస్థాన తీర్పులకును నీనగరము కేంద్రస్థాన మగుటచే నిచ్చటికి విచ్చేయు సోదరులతోడను, సంఘాభిమానులతోడను, ఇచ్చటి స్థానిక సంఘసోదరులతోడను నాసంఘసేవాభిలాషను వెల్లడించి సంఘాభివృద్ధికి దేవుడిచ్చిన శక్తినంతయు నుపయోగించక పోయినను కొంతలోఁగొంతగనైనను త్యాగమొనర్చుదని, వేయ్యారువిధముల సవినయముగ మొరబెట్టుకొనుచు తదభివృద్ధికిం దగిన కరపత్రములను గొన్నిటిని మనసోదర సోదరీమణుల కందఁజేసితిని. అంతటితో బోక యెట్లయినను సరే మన కులసేవకెంతయును సహకారమనదగు పత్రిక నొక్కటి ప్రచురించఁబూనుట యత్యావశ్యక

మగు కార్యమని తలంచి భువనేశ్వరీ మాసపత్రికను బ్రకటింప వలయునను కుతూహలము మితికి మీరి పొంగిపొరలుటచే యుక్తాయుక్త విచక్షణలేని వృద్ధివ్యయమునకు లోనై యెందు నను నీప్సితార్థ సిద్ధుడను గానైతిని. తదుపరి ఆంధ్రపత్రిక, న్యాయదీపిక, మొదలగు పత్రికారాజముల మూలముగ నీవిష యికమగు కొందరి సంఘాభిమానుల మైత్రి సమకూడుటచే నట్టి ప్రోత్సాహకరమగు లేఖలవలనఁ గలిగెడు భ్రమకులోనై వారి యసాధారణ సంఘసేవానుభావము సంఘాభ్యుదయము న కెంతయును సహకరించ గలదను దృఢవిశ్వాసము నెలకొని అట్టి సుదినములెప్పుడు తటస్థించునో, నాశక్తి వంచన లేని సేవనెప్పుడు వినియోగించి కృతార్థుడ నగుదునో యను ను త్కంఠత ప్రబలి యాభావమును మరల్పలేక తదను గుణ్యము గు నాందోళనలో బడి ధననష్ట శరీరకష్టములకు బ్రాల్పడుట చేతను, ఫలితము కన్పట్టక పోవుటచేతను కడకు మతిభ్రష్టుడ నయి రెండు మాసముల పర్యంతము విశ్రాంతిఁ గైకొన వలసిన వాడనయితిని. గత జన్మవాసనాబలముననో మఱి యేవిధమున నోగాని యింతటి మార్పుగలిగియును నాహృదయమున సంఘా భిమాన మించుకేనియుఁ గొఱతవడినది గాదు.

గోదావరి పుష్కర ప్రవేశ సమయమున సంఘపురోభి వృద్ధికిఁ బ్రథమ ప్రయత్నముగ దేవాంగపత్రిక నెలకొల్పనగు

ననెడి సదుద్దేశమును వెలిబరచుచు నన్ను రాజమహేంద్రవర మునకు రమ్మని శ్రీమంతులగు కొందరు మిత్రులు నాకుత్తర ములనుఁ బంపుటచే చిరకాల మిత్రుల సందర్శన మహాభాగ్య ముతోగూడ పత్రికా సంస్థాపన సువిశేషము గూడఁ దర్శించ గలదను నత్యాశతోఁ గౌతమీతీరమునకుఁ జనియుంటిని గాని యందునను సార్థకము గన్పట్టమిచే తనచేతులే తనకు తోడనె డు నార్యోక్తిని పునఃస్మరణకుఁ దెచ్చుకొని నాకావిషయము న స్వకుటుంబబాధ లడ్డు పడకుండునట్లు నాబాధ్యతనుఁ దొలఁ గజేసికొని యీప్రాంతమునఁ గలుగు తక్కిన నాసోదరులతో నీవిషయమును గురించి నొక్కి చెప్పుచు వారి నిరుత్సాహకర మగు లేఖలకును, సమాధానములకును వెనుదీయక నీనగర మున సభ నొక్కటి జరుప నెత్నించి తన్మూలకముగ నిష్టసిద్ధి నిఁ బడయగోరి యత్నొనర్చితిని. భగవదనుగ్రహమున నక్లై యఖిలభారత దేవాంగ మహాజనసభ సమావేశమగుటకై మాహ్వానసభ సంఘ పక్షమున నన్నును బ్రహ్మశ్రీ, గోమేధి కం, చంద్రమౌళీశ్వర స్వాములవారినిన్ని యాంధ్రదేశ ప్రచా రమునకు నియమించిరి. మేమట్లొనర్చుచు కాకినాడయందు జరుగు భారతదేశీయ మహాజన కాంగ్రెసున కచ్చటికిఁ జేరువ ప్పటికి చెన్ననగర సమావేశ మాగిపోయినట్లు తంతి వార్తచే దెలిసి యచ్చటి నగరవాసులగు శ్రీయుత కాలెపు, గంగయ్య గారు, నమశ్శివాయగారు దొంతంశెట్టి, మల్లికార్జునయ్య,

బి. ఏ గారు మున్నగు ప్రముఖు లచ్చటి దేశీయ కాంగ్రెసునకు విచ్చేసి యుండిన వారిలో నుండి దేవాంగ సోదరులను ప్రత్యేకముగ సమావేశపరచిరి. ఏది యెట్లయిననేమి? ఆసమావేశ ఫలితముగ పిఠాపురమునుండి దేవాంగసేవ యను పత్రిక వెలువడుటయు పెద్దాపురమునందు ఆంధ్రదేవాంగ సభ జరుపుట కొకయాహ్వాన సభ జరుగుటయు ఫలితములైనవి. 1924 వ సంవత్సరాంతముననైన నిచ్చట నఖిలభారత దేవాంగమహాజనసభ జరుపుటకుఁదగిన ప్రయత్నములెల్లను సంపూర్ణముగ కొనసాగించినను, అదియును బొంబాయిలోగూడిన నానానాయక సమావేశమువలన నాగిపోవలసినదయ్యెను. కాని యేదియెట్లున్నను యెంతకాలము నుండియో నాహృదయమునఁ బొంగిపొరలుచున్న భావ తరంగము లీ 1925 సంవత్సర ప్రారంభమున గ్రంథమాలా రూపముగ నైనను వెలువరించ గలిగితిని.

ఎటులనయినను సంఘమభివృద్ధిగాంచునా? తోడి కులజులతోబాటు మనవంశముగూడ నాగరిక ప్రపంచమునందు పాలుగొని సకలలాభములనుఁ బొంది స్వాతంత్ర్యము ననుభవించి సిరిసంపదలతో తులదూగునా యనియును, సంఘము నావరించియున్న యజ్ఞాన పిశాచమునుఁ బారదోలి విద్యను ప్రసరింపఁ జేయుమార్గమెట్లు లోనగూడునా యనియును, నాకుఁగల మనోవిచారమును మరింత పెంపొందించెడిని.

ఎచ్చటనో నేప్రాంతముననో యిదిగ నొకకొందరు మాత్రము శ్రీమంతులును విద్యావంతులు నుండియే యున్నను వారి యందునను పరస్పర ద్వేషములును స్వాభిమానములునుఁ బ్రబలియుండుటచే మాదృశుల సదుద్దేశములు సక్రమమగు జయమునుఁ బడయఁజాలక వారల పరస్పర భేదాభిప్రాయములే కారణముగ కాలము జరిగిపోవునట్లున్నయది.

ఇప్పుడిప్పుడు మన ప్రాంతమునఁగల సోదరయువకుల లేఖలనుఁ బట్టిచూచినచో మన సంఘమందుగల యువకు లిప్పుడిప్పుడే మేల్కొనుచున్న క్లైనిఁగి వారి యభిమానమును యుత్సాహమును సంఘపురోభివృద్ధికి యాధారపడగలదను విశ్వాసము నాకుఁ గలుగఁజేసెడిని.

నాయిప్పటి సంకల్పము కనీసము రెండుమాసముల కొక్కతూరియైనను కులాభ్యుదయమున కనువుగ తేటతెనుఁగున నొక్కొక్క గ్రంథము చొప్పున వెలువరించి యట్టిది బీదలు సైతము కొనుటకు వీలుగునట్టి తక్కువధరను నిర్ణయించవలయునని దలఁచిన నాయుద్యమమునకు స్వకులాభిమానులగు శ్రీమంతులును పెద్దలును పండితులును యిప్పటికివి ఇకముందునుఁగూడఁ దోడ్పడ గలరని విశ్వసించుచున్నాడను.

ఇట్టి గ్రంథమాలయందభిమానము జూపు రాజపోషకులకును, పోషకులకును, చందాను నిర్ణయించుటకంటెను

వారి యనుగ్రహాధీనమని వదలుటయే న్యాయమని యట్లొనర్చితిని. రాజపోషకులుగను, పోషకులుగను నుండఁదలఁచినవారి పవిత్రనామములనుప్రచురింపఁ దలపెట్టితిని.

చందాదారులుగా జేసువారలకుఁ బ్రవేశ రుసుముగాని వెలువడు గ్రంథములన్నియునుఁ గొనవలెననెడి నిర్బంధము గాని లేదు. అంతియేగాక నాశక్తి నెఱింగిన ప్రతివారును నా సంఘభక్తియే యీగ్రంథమాలారూపముగఁ బరిణమించినదని తలఁపక మానరనుటలో నాశ్చర్యమేమియుఁ గన్పించదు.

మఱియును నిట్టి నాయత్నము నేను విద్యాధికుడనై నాప్రతిభావిశేషమునుఁ బండితులపక్షమునఁ బ్రఖ్యాతిఁ బడయుటకు గాక పోయినను సంఘభక్తిచే సంఘోద్దేశములను యేదో యొక విధముగా సోదరులందరి పక్షమునఁ బ్రకటింపఁ గలుగుటయే ముఖ్యోద్దేశమని తలఁచుటచే యట్టి విద్యాలోపములను పండితులగు వారు సోదరభావంబున సైరించి నాకుఁ దెలిపిన యెడల పునర్ముద్రణమున సంస్కరణములతో సవరించుకొనుచున్నాడను.

సోదరీసోదరు లందరును గ్రంథమాలాబాలికను ప్రేమాతిశయమున సక్రమముగ పోషించుచు రాగలరని మరిమరి ప్రార్థించుచున్నాడను. గ్రంథమాలాభివృద్ధికి సత్పురుషుల

హృదయములే స్థిరవసతులుగా నుండుటంబట్టి ప్రతిదేవాంగ సోదరీసోదరులు వారివారి యనిర్వ్యాజ ప్రేమాతిశయమునఁ బరిపాలించఁ గలరని విశ్వసింతును.

పుస్తకమును వ్రాసిముగించియు విద్యాధికుడను గాకుండుటవలనం గలిగిన తదితరకారణ సందేహముల వలన ప్రకటించుటకు వెనుదీయుచుండిన నన్నుఁ దగుప్రోత్సాహముతో నిర్బంధించి ప్రకటింపఁజేసిన నామిత్రవర్గమునకును దీనిని సకాలమునకు తగుసవరణలతో ముద్రింపించి సహాకారమునుఁ జూపిన నాబాల్యమిత్రులగు శ్రీవైఖానస ముద్రణాధిపతి శ్రీమాన్, బాలకలానిధి, డి, శేషాచార్యుల వారికిని నాకృతజ్ఞతావందనము లర్పించుచున్నాడను.

ఇట్లు,

విధేయుడు.

దేవాంగవంశసోదర వాత్సల్య సముపేతుడగు

గ్రంథకర్త,

పొన్నేరి, రామకృష్ణయ్య.

అనురూప.

ఇది శ్రీమాన్, బాలకలానిధి, డి. శేషాచార్యులవారిచే నీతిబోధకముగ రచింపంబడిన అయిదంకముల నాటకము. ఇందు రత్నవర్మకష్టములు రూపణికయను వేశ్య మాయోపాయములు, అనురూప పాతివ్రత్యము, చెలికత్తెయల నేర్పరితనము ను చూచినగాని తెలియజాలదు. అనేక రంగములయందు ప్రదర్శించి పారితోషికములందిన నాటకరాజము.

రూ. 0—10—0.

పాండవ కాలనిర్ణయము.

ఇది పాండవులయొక్క ప్రతికార్య మాచరించిన దినములను శ్రీమహాభారత వచనానుసారము యుక్తియుక్తముగ విపులముగ విమర్శింపబడి వారికాలమును విశదీకరించి యున్నది. శ్రీమాన్, వాడపల్లి, కృష్ణమాచార్యులవారు రచించిరి అందందు భారతములోని అపూర్వచారిత్రిక విషయములెల్లను జాగ్రతతో పరిశీలించి వ్రాసిన సత్యమగు విమర్శన గ్రంథము. ఇట్టి యపూర్వగ్రంథ మిదివరకు ఆంధ్రభాషయందు వెలువడి యుండలేదు. రూ. 0—12—0

మా నేజరు:—కలాకల్పవల్లీ గ్రంథమాల,

మాన్యల్లూరు, మాదరపాకంపోస్టు,

చెంగల్పట్టు జిల్లా, అని వ్రాయవలయును.

శ్రీరస్తు.

శ్రీరామజయమ్.

శ్రీరామలింగ చౌడేశ్వర్యై నమః.

దేవాంగ సంఘ ప్రబోధము.

శ్లో. వందే నిత్యం భవభయహరం సర్వలోకాధివాసం
నిత్యాకారం సకలజగతాం సూత్రదత్తార మాద్యం
భావాతీతం త్రిగుణరహితం తత్త్వమస్యాదిగమ్యం
దేవాంగాఖ్యం పరమపురుషం సచ్చిదానంద రూపమ్.

మతము.

ఈకాలమున మన మెన్నియో లెక్కకు మిక్కుటమగు మతములనుం గనులారగాంచు చున్నారము. చెవులార నాయా మతాభిమానులు సెప్ప వినుచున్నారము. పురాణములలో నాయా మతములనుంగూర్చి యెంతయో విరివిగ వ్రాసియున్న దానినిం జదువు చుందుము. ఆయామతములకు సంబంధించిన మతాచార్యులతో మనకుబని లేకున్నను నాయామతాభిప్రాయములనుం దెలిసికొను దలంపుతో మనయవసరపు పనులెన్నియుండినను వాటి నన్నిటినిం జాలించి శరీరమునకుం గష్టమనిగాని ధననష్టము కలుగుననిగాని లెక్కింపక నాయామతాచార్యులు బో

ధించు బోధనలను వినుటకు వెళ్లుచుండుట మన కలవాటై యున్నది. మన మెన్ని మతబోధనలను విన్నను ఆమతకర్తల బోధనల యందు మనకు పరిపూర్ణ నమ్మిక మేర్పడినను మన మేమతమునకుఁ జెందినవారమో యామతమును సర్వసామాన్యముగా మనము వదలిపెట్టుదుమా? వదలి పెట్టుటకు మన మనస్సు యొకవేళ చలించినను బుద్ధిసమ్మతించునా? సమ్మతించదు. మన యాత్మ పరమతమునందు సమ్మతిఁ జూపకపోవుటకు బలవత్తరమగు కారణమేదియో యొకటియుండి తీరవలయును.

శ్లో. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః.

భగవ. అధ్యా. 3. శ్లో. 3౫.

ఏకాలమునఁగాని స్వధర్మము తన్నుపాలించును. ఎంత గొప్పదైనను పరధర్మము పాడుచేయు నను గీతావాక్య మిందులకు ప్రబల ప్రమాణము.

మనము మతప్రేమతో నెన్నియైనను జెప్పవచ్చును, వ్రాయవచ్చును. కాని యందు ముఖ్యమైనది మనము జన్మించి మాటలాడుటకు శక్తిజనించినది మొదలు మన జననీజనకులును మిత్రులును బంధువులును మన మతగురువులును మన మతమునుగూర్చిన శ్రేయములును కట్టుదిట్టములును మన హృదయమున నాటున ట్లుగ్గుపాలతోఁ బోయుటయే కారణమని కూడ జెప్పనొప్పును. మనము బాల్యమున విద్యాభ్యాసము

జేయునపుడు మనల మనమతమునుఁగూర్చి యితర మతబాలురు నిందించినచో మనలోనుండి మనకునుఁ దెలియనంతటి యాగ్రహముజనించి యేమేమియో తబ్బిబ్బులుగ మాటలాడుచుండిన మన చిన్ననాటిచర్యలు జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనిన మనహృదయమునకుఁ దట్టక మానదు. మనకు చిన్నతనమునందుండు మతముయొక్క పట్టుదల పెద్దపెరుగుకొలది తగ్గుచుండును. ఇట్లు మాఱుటచే మతప్రేమ ప్రస్తుతము చిలుకపలుకులవలె నామమాత్రావశిష్టమై యున్నది. ఇట్లుండియు తనకుగాని తన మతమువారికిఁగాని యేమాత్రము పయోగపడకపోవుటచే నిమతాభిమాన ముండియు-చచ్చినదనియే చెప్పవచ్చును. ఇట్లు వ్రాయుటచే చదువరులు సందేహింతురేమో? సామాన్యముగా మనవారిలో శరీరారోగ్యముతో నుండు మనసోదరులలో ననేకులు పనిచేసికొని జీవించుటకు శక్తి గలిగియు దుర్మార్గమతాచార్యుల సహవాసమునఁ దుర్మతి వాసనాబలమున సోమరికూటమునకుఁ బెద్దలై యుండి తమ భార్యబిడ్డలను పోషించుట వదలిన దొడ్డల సజ్జనులు వీరికి పరమబ్రాహ్మణులని బిరుదమిచ్చుటయేగాక జీవచ్ఛవములని కూడయందురు. దీని భావమేమి? ఉండియు చచ్చిన పీనుగయనియే కదా? కులాభ్యుదయమున కుపయోగపడని మతప్రేమ యెంత గలిగినను కార్యరూపముఁ దాల్చకపోయిన నేమి ప్రయోజనము? మన మెంత కాలము మతాభ్యుదయమునకు సేవఁ జేయమో, మనమతమును ప్రేమింపవలసినంత ప్రేమింపమో, అంతవఱకును మనమతమునకుఁ జెందిన ప్రతివాఁడును ఇత

రులు తమ దేమతమని యడిగిన, బాధ్యతతో మన మతపవిత్ర నామమును జెప్పుటయు వ్రాయుటయు నెంతయు నసమంజసము. మనమతమునుఁగూర్చి తగినంతశ్రద్ధ మనమెప్పుడు చూపుదుమో, ఎప్పుడు యీ గాఢనిద్రనుండి కనులు దెరచెదమో, చూపవలసినంత మతప్రేమను మనవారు ఏ సుదినమునఁ జూపుదురో, అట్టి సుదినము లెప్పుడువచ్చునో, మన మతము యెన్ని శతాబ్దములకాల మీతీరున నుండవలయునని మన మతకర్తయగు గౌరీశుడును మనమతాధి దేవతయగు చూడాంబికాదేవియు శాసించియున్నారో కాలమే తెలుప సమర్థత గలదైయున్నది. ఇట్లని మనము కాలము నెదురుచూచుచుండుటయు, పురుష ప్రయత్నములు మతాభివృద్ధికిఁ జేయకుండుటయు, మానవధర్మమని యెవ రనగలరు ? మతాభివృద్ధికి పురుషప్రయత్నము శక్తి వంచనలేక చేయుటయే పరమధర్మము, దైవము మనకిచ్చిన వివేకమును మన మతాభివృద్ధికి వినియోగించుటలోనే మన తెలివితేట లిమిడియున్నది. ప్రపంచమునఁ జన్మించిన మనమందరమును మన మేలుకొఱకు నేమేమియో విసుగు విరామములేక నాలోచించుచుందుము. కొన్ని మనము తలచిన దానికన్నను మించిన జయమును మఱికొన్నిటిలో ననుకొననంత యపజయమును పొంది తలవంపులు తటస్థమగుచుండును. ఇట్టి సందిగ్ధస్థితిలోనే మాటిమాటికి , శ్లో. అన్యథా చింతితంకార్యం దైవ మన్యత్ర చింతయేత్ ' అను గీతావాక్యము ననుసరించి తానొకటిదలఁప దైవమొకటి తలచునను మాట యథార్థమైనదని మంత్రరాజము

వలె మననము చేయుచుండుట మనకు దినదినానుభవమే. ప్రబలసాక్ష్యముగూడ నైయున్నది. మన మెంతకాలము మతముపెకుక్య— యత్యావశ్యకతఁ దలపెట్టమో యంతవఱకు మనమతాభ్యుదయమునకు మార్గమేర్పడదు. సరియైన మార్గమేర్పడునంత దనుక మన మతమున కిప్పటిగతియే పట్టియుండును. ఇట్లు వ్రాయుటచే ప్రస్తుతకాలమున మనమేమి యంతటి బీదస్థితి పొందున్నవారమా? అనిన యనుదినము వార్తాపత్రికలఁ జూచెడి మిత్రులును ప్రపంచ చరిత్రలుపఠించి యాయాదేశ మతపరిస్థితులు దెలిసికొనిన మాననీయులును మన మతాభిమాన సోదర సోదరీమణులును మన మత మమిత బీదస్థితియందున్నదనియే నొక్కి చెప్పుదురు. మన మిప్పటికైనను దగినంత శ్రద్ధను తీసికొనక పోతిమేని మన మత మడుగంటి పోవునని యే చెప్పవలసియుండును. ఇప్పటికే యచ్చటచ్చట ,, మతము మతము అని యేడ్చిన మత మన్నము బెట్టునా? గుడ్డనిచ్చునా? ,, అను పెద్దలు గూడ కొందఱు గలరు. ఈ పెద్దలకు సమాధానము జెప్పవలసిన యవసర మేర్పడినపుడు మతాభిమానులకు తలనొప్పి గలుగుటయే గాక కనులవెంట నీరురాక మానదు. ,, మతమునం దెవరికిని లేని ప్రేమ వీరికేల ? పనుగురితోఁబాటు పడియుండి చచ్చిన చాలదా?,, అనువారుగూడ మనలో లేకపోలేదు. ఇంకలకు వీరికిఁదగిన సమాధానము చదువరులే చెప్పిన బాగుండును. మనకులమే యొక నావయనుకొందము. మన మందఱము నావలో ప్రయాణము సాగించుచున్నాము, అట్టి తరుణమున నావకు చిన్నరంధ్రము పడినదని

మనలోనొకరు కనుఁగొని మనకుచెప్పెను. మనమింకరము వినియు విననట్లుండిన నారంధ్రమునుఁ గనుగొనిన ఒక్కడేమి చేయగలడు? 'ఆరంధ్రమువలన మన నావ కపాయముతప్పక కలుగగలదు. మన మందఱ మా ప్రవాహములో మరణించుట నిశ్చయము. ఇప్పటికైనను ఆరంధ్రమును మూయుటకు మన మందఱము ప్రయత్నించితిమేని ఈయుపాయము నుండి తప్పించుకొని దరిఁజేరవచ్చును.' అని రెండవపర్యాయము గూడ నెలుగెత్తి పలికెను. అప్పటికి నెవరును కదలలేదు. 'ఈశ్వరాజ్ఞతప్పించుట కెవరికి సాధ్యము?' అని ఈశ్వరప్రార్థనఁ జేయుచుండెను. ఇంతలో రంధ్రము పెద్దదై జలమునిండుటచే నావ మునిగెను. అందఱును మరణించిరి. ఈసామెత మన కులమునకు సరిపోవునేమో? ఇదివఱకు కులోద్ధరణఁ జేయగల సమర్థులు, శ్రీమంతులు, విద్యావంతులు, కులసేవఁ జేయకనే మరణించిరని చెప్పవచ్చును. ఇప్పుడుండువారును గతించినవారిమార్గమునే యనుసరించుచున్నారు గాని ప్రస్తుతపు కాలచక్రము యొక్క మార్పును గనుగొనక యున్నారు. సభల యొక్క (సంఘముయొక్క) విలువను మనవారు గ్రహించినట్లగపడదు. "దేవాంగ విద్యాభివృద్ధి సంఘము" మనము స్థాపించెద మనుకొందము. ఈ సంఘమునకు సంవత్సరమునకు నాలుగణాలు (అనగా నెలకు నాలుగు దమ్మిడీలు) ప్రతి సభ్యుడు నిచ్చు యేర్పాటనుకొందము. పలుకు బడిగల శ్రీమంతులు, విద్యావంతులు, శ్రమఁదీసికొని నాలుగువేలమంది సభ్యులనుఁ జేర్చిన సంవత్సరమునకు వేయిరూప్యములు చేరగలవు గదా? దీనిని

మనము విద్యార్థుల కుపయోగించుట కెంతయు సులభముగ నుండును గదా? కలకత్తాలో ప్రచురించు అమృత బజారు పత్రికా విలేఖకుడు వాషింగ్టన్ నగరమునందుండి 1924 సం. మార్చినెల 7-వ తేదిన వ్రాసిన వ్యాసమునందు (మహాత్మ గాంధిగారి విడుదల) అంతర్జాతీయాభిప్రాయము. అను శీర్షిక క్రింద వ్రాయుచు "1922-వ సం. జూన్ నెలలో అమెరికా కార్మిక సాంవత్సరిక సమావేశము జరిగెను. ఈ ప్రతిష్ఠాపనయందు 50 లక్షలమంది సభ్యులుచేరియున్నారు" అని వ్రాసిరి. వారిసంఘబల మెంత బలవత్తరముగానున్నదో చూడుడు. మనదేశములో దేశీయకాంగ్రెసు దప్ప మరేసంఘములో లక్షమంది సభ్యులు గలరు? మన మందరమును పట్టుబట్టి సరియగు కృషిసలిపిన మన సంఘమునకు కొన్నివేల సభ్యులనైనఁ జేర్చవచ్చును. కొందరు శ్రీమంతులు ధనము నష్టమగుననియు స్వకార్యములకు భంగము గలుగుననియుఁ దలఁచుకొనక ప్రచారము తీవ్రముగానలిపిన సభ్యులుచేరుట ప్రయాసలోని పనికాదు. మనగురువులు మనసంఘోద్ధరణకుఁ దోడ్పడి నాయకులుగా నిలచి పనిచేయుదురని మన మశ్రద్ధతో నుండిన నిది యిప్పటికిఁ జరుగుపనికాదు. సంఘమనునది పెద్దలందరుఁజేరి స్థాపించిన స్వార్థత్యాగబుద్ధితో సంఘసేవఁ జేయు మహనీయులు లేకపోలేదు మనకు సంఘమే లేనపుడు సంఘసేవకు లెచ్చటినుండి బయలుదేరుట? కులముయొక్క శ్రేయోదాయకమునుగోరియేకదా కులాభిమానులు 'కులములో విద్యలేదు. విద్యలేమిం జేసి మూఢనమ్మికలు ప్రబలమగుచున్నది. కులకట్టుబాట్లు సడలిపోయి

నది. అభివృద్ధి సంఘములు స్థాపించవలయునని చెప్పుట యిందులో నేరారోపణఁ జేయఁదగిన దేమున్నది? ప్రస్తుతము కులాభిమానులు మూలనాడువారికి సమాధానముఁ జెప్పుట యత్యావశ్యకమగుటచే శ్రీశైలయాత్ర ప్రశంస గొంతతీసికొనుచున్నాడను. మనమందరమును సుప్రసిద్ధదివ్యక్షేత్రములలో నొక్కటియగు శ్రీశైలమునకు వెళ్ల సంకల్పించుకొని యాత్రసాగించుచు మార్గమధ్యమున నడవిలో నొకధర్మాన్న సత్రములో సూర్యాస్తమయమునకుఁ జేరి యారాత్రి యచ్చటఁ గడపి మరునాఁడుదయమున లేచి మనమనుకొనినచోటికిఁ బోదలచుకొని యందు పరుంటిమి? యాత్రవాసులయొద్ద ధనమేగాక భోజనసామగ్రి సైతముండునని దలంచి యాయడవులనుండు కిరాతకులగు దొంగల గుంపు మనలఁగొట్టియైనను లేక చంపియైనను మనమూటల నపహరింపఁ దీర్మానించుకొని మనముండు చావడిఁ బ్రవేశించి నపుడు మూటలు కాపాడుకొనుటకును తన్నులు దప్పించుకొనుటకును ప్రాణమానములు కాపాడుకొనుటకుఁ దగిన సదుపాయములు చెప్పు మనమిత్రులకు మనము సాయపడి యప్పటియాపదదప్పించుకొనవలయునా? లేక మనకు శత్రువులగు దొంగలచేత మానప్రాణములఁ గోల్పోవలయునా? ఎంతటి యవివేకియైనను యీతరుణమునఁ దొంగలబారినుండి తప్పించుకొనుటకుఁ దగిన ప్రయత్న మొనర్చియే తీరునుగదా? అట్లే యిప్పటి మనకుల స్థితిగతులనుబట్టి "ఎప్పటికెయ్యది ప్రస్తుత, మప్పటికా మాటలాడి యన్యులమనముల్, నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరుగువాడు ధన్యుఁ"డను నీతిని గ్రహించియే తీరవలయును.

మన మూరక గ్రహించినంతమాత్రమునఁ బ్రయోజనము లేదు. మతమునందలి ప్రేమయెప్పుడు

మన హృదయములకుం బట్టునో యాక్షణముననే మన మిప్పటికంటె నభివృద్ధిఁ జెందగలము. మన మెప్పుడు చాలినంత బాగుగ నుందుమో యపుడే మన మత మిప్పటికంటెను ప్రకాశవంతము కాగలదు. దేశకాల పరిస్థితులను గమనించుటచే ప్రతివ్యక్తియు బాగుపడుచుండును. ప్రతివ్యక్తియుఁ బాగుపడినఁగాని మన మత మభివృద్ధినందుటకు మార్గము లేదు, ఏమతమునఁగాని యామతమునకు సంబంధించిన ప్రతి మనుష్యుడును బాగుండురనుటయుఁ గల్ల ఏమతమున నూటికి యిరువదిమంది లక్ష్మీసరస్వతుల దయనుఁ బొందియుందురో యామతమభివృద్ధిలో నుండునట్లు విజ్ఞులుగణన చేయుదురు. మనమత సంఖ్యకుఁ దగినవిద్యగాని కలిమిగాని మన మతమున నున్నదా యని లెక్కించి చూచినయెడల మన మెంత యభివృద్ధిలో నుండునదియును, క్షీణదశ నందుచున్నదియును, మనకుఁ దెలియఁగలదు. దీనిని నిర్ణయించుటకుఁ బాఠకమహాశయులే తగినవారలని వారియందే యీబాధ్యత నుంచగలఁచితిని,

మతము మతమని యనుకొనినఁ జాలదా యింతకుమించిన మతాభిమానమేలఁ జూపవలయుననియుఁ గొందరు చెప్పుచుండ మనమయ్యది వినుచునే యున్నారము. వీరికి మనమెట్టి సమాధానము చెప్పగలము? శరీరము శరీరమనుకొనిన బాగుండునే శరీరాభివృద్ధికిఁ దగిన సౌకర్యము లేలజేసికొనవలయును? ఇండ్లెందుకు? వాకిండ్లెందుకు? బట్టలెందుకు? ఆరోగ్యవిధానము లెందులకు జేసికోవలయునని చెప్పిన బాగుండునేమో!

మన మత మిప్పటికంటెను ప్రకాశవంతముగ నుండవలయునని తలపోయుటలో నతిశయ మేమున్నది ? ఇతరులు మీ మతమేమని మనలఁ బ్రశ్నించినప్పుడు మనము మన మతమును మఱుగుపరచి మఱియొక మతనామము నుచ్చరించుటకు సాహసింతుమా ? సాహసింప జాలము. ముమ్మాటికిని సాహసించి చెప్పజాలము. కావున మనకు పరిపూర్ణ మతాభిలాష జనించిననాడే మతోద్ధరణకుఁ బూనుకొనగలము. మతోద్ధరణకుఁ దోడ్పడుటకు మున్ముందు మతాభిమానము ప్రతివారికుండిననేగాని మతోద్ధరణము విజయమునుఁ గాంచఁజాలదు. అట్లున్ననాడే విజయము సంపూర్ణముగ కలిగి తీరును. జయాపజయములు, కలిమిలేములు, మానావమానములు, కాలానుసరణముగ మానవులకెల్లు గలుగుచుండునో యట్లే మానవులకు సంబంధించినమతమునకును సంభవించుచుండును. అయిననుఁ బ్రయత్నములు మానవాధీనములు ఫలిత మీశ్వరాధీనమనెడు నమ్మకముతో ఈశ్వరానుగ్రహము బడయుటకుఁ బ్రతిదినమును మతాభిమానులందరు నొకకాలమును నిర్ణయించుకొని మన తండ్రియగు శ్రీరామలింగేశునిఁ బూజించుటయేగాక మన తల్లియగు చౌడాంబికాదేవిని సైతము ధ్యానించుచు మన స్వమతోద్ధరణకు ననుగుణ్యమగు సముద్యమములను మతాభిమానులగు వ్యక్తులందరును ,, కలౌసంఘబలౌ ,, అనెడు ధర్మమును గ్రహించి మతోద్ధరణ మునకుగాను వారివారి వ్యక్తి సంబంధమగు భేదాభిప్రాయములం జంపుకొని సంఘములుగాఁగూడి యోచించు టత్యవసరమై యు

న్నది. (మనము సంఘములుగా గూడి మతాభివృద్ధికిఁ గృషి సలుపుటచే దేశాభ్యుదయమునకుఁ బాటుబడు దేశనాయకులు మనలఁ బరిహసింతురని యపారమైన దేశాభిమానముగల సన్మిత్రులుకొందరు చెప్పుదురు. కాని వీరిస్థితికిని మనప్రస్తుతస్థితికినిఁ గొంత యోచించిన యెడల సమీప సంబంధముండు నట్లగుపడినను మనవారిలో నూటికొకరు దప్పఁ దక్కినసంఖ్యలంతయు నెన్నియో వేలమైళ్ల దూరము నందున్నారని చెప్పవలసియుండును.

దేశమాతను సేవించు పరిపూర్ణదేశభక్తులు మతములయొక్క యత్యావశ్యకత నెఱింగినవారు కావున తమ తమ మతముల నభివృద్ధికి, ఇతరమత ద్వేషములేక పాటుబడుట విద్యుక్తధర్మములలో నిది యొకధర్మమని చెప్పుచుండుట వినుచున్నారము. ఏమతముగాని ప్రథమమున మంచి యభిప్రాయముతోడనే మతస్థాపకులు స్థాపించుచుందురు. కాని కాలము మారనుమారను కొన్ని యభివృద్ధిజెందుచుండును, మఱికొన్ని దురాచారములకు లోనై వారి మతమునకేగాక దేశమునకే యపకారము చేయుచుండును. మతదురాచారములఁ దునుమాడి సదాచారములను స్థాపించుటకు పోరాటములు సలుపు మతప్రేమ దేశాభ్యుదయమునకెంతేనిఁ దోడ్పడుననుట యథార్థము. దేశమునందుండు నాయామతములు సజ్జనసమ్మతమగు పద్ధతులతోఁ దులదూగుచుండునపుడే యొండొరులకు నయికమత్యము పెంపొందు చుండును.

ఐకమత్యము.

మతమునందు భక్తియు, ననురాగము నుండవలయునని ప్రబోధము జేసినందున నితర మతములతో పోరాటములనుఁ బెట్టుకొనుమని యభిప్రాయ బడగూడదు. ఇతరమతదూషణలేక స్వమతరక్షణము నాచరించుటయే యైకమత్యమునకు కారణము. ఐకమత్యబలముననే యెల్లరును బరస్పరానురాగము గలవారలగుదురు. ఐకమత్యమే దేశమున నేకులమున ఏమతమునఁ బ్రబలునో యాదేశము ఆకులము ఆమతము మిగుల నభివృద్ధినందితీరును. ఈయైకమత్యబలము సామాన్యముగనే దేశమునఁగాని, ఏమతమునఁగాని, కడుసులభముగ సమకూడజాలదు. అందువలననే యీయైకమత్య స్థాపనార్థమందరు నాయకులును బలుపాటులు బడుచుండుట మన కనులార గాంచుచు చెవులార వినుచున్నారము, ఎందరో దేశాభిమానులు వ్యయప్రయాసలకోర్చి తీర్థయాత్రలకేగు వారలకన్నను నెక్కుడుత్సాహమునఁ బలుతావుల కరిగి శీతోష్ణములకు సహించి ఆయాపట్టణ గ్రామములయం దుపన్యసించి మతాభిమానముతో నితరమతముల లోపములనుఁ జూపక తమమతమునందలి ప్రస్తుతావస్థలం దెలిపి సంఘముల యందైక్యభావమును నెలకొల్పుచున్నారలు. ఐక్యభావము కుదురవలెననినఁ దన మతప్రాశస్త్యములను నొక్కి యెంతేని దెలుపవచ్చునుగాని పెరమతములలోని లోపములనుఁ జూపుటకు బూనరాదు. మనమందరమును సోదరభావమును వహించుట దైవమునకు సంతోసము. మనము నడుమఁ దెచ్చిపెట్టికొనిన యభిప్రాయ భేదములను వదలవలెను. ఒకరినొకరు ద్వేషించుచు దూషించుచుఁ బరస్పర సహాయులుగాక నుండుట పాపమూలము. ప్రపంచముననుండు నన్నినదులును వివిధములుగఁ బ్రవహించినను గడకు సముద్రమునుఁ జేరుభంగి నన్నివ్యక్తుల యభిప్రాయములందు భిన్నమైయున్నను మతాభివృద్ధికే కారణముగాన వారివారి యభిప్రాయములు భిన్నములైనను యుక్తాయుక్త విచారణలతో నైకమత్యమును మాత్రము విడువఁజనదు. ఆయా దేశములలోను. కులములలోను జరుగు మహాసభలయందును, పత్రికలయందును దేశనాయకుల యుపన్యాసములయందును ముఖ్యసారాంశమే మున్నదని చర్చించిన యెడల ఐకమత్యము. ఐకమత్యము అనుటయే మనము వారి బోధనల సారాంశముగ నెరుంగగలము.

ఐకమత్య మితర దేశములకన్నను మన దేశమునఁ దక్కువనుట నిశ్చయము. మన సంఘమునం దసలే లేదని జెప్పినను యతిశయోక్తి గానేరదని నాయభిప్రాయము. ఇట్లుండిన నెన్నటికిని సంఘ మభివృద్ధి నందజాలదు. గాన మనలో సంఘైక్యము చాలవరకు పెంపొందవలసి యున్నది. నేడు బెల్గాం మహాకాంగ్రెసునందు గాంధిమహాత్ముడు గూడ నేమనెను? 'స్వరాజ్యపార్టీ వారికిని, కాంగ్రెసు పార్టీ వారికిని ఐకమత్యము కుదురనిది స్వరాజ్యమురాదు' అని ఘంటాపథముగ చాటిచెప్పెను. అట్టి పెద్దసంఘముల యందే యైక్యము సాధనముగ నున్నపుడు మన సంఘమునందు ఐక్యభావమెంత యవసరమగునో పాఠకులూహించు కొందురుగాత, అనేకములగు చెత్త ప్రోగులనుఁ

జేర్చి పేనినదారమునుం ద్రెంచుటకు సాధ్యముగానిది యొక్కొ-
క చెత్తప్రోగును విడదీసిన నెంత సులభసాధ్యమగునో యట్లే
సంఘబలమునకు ముఖ్యముగ నైక్యభావముండి తీరవలయును.

ప్రేమ — భక్తి.

మన సంఘమున నైకమత్యము బొత్తుగ లేదనుట నిర్వివాదాంశము. కావున నైక్యభావమును ముందుగ కుదుర్చుకొనవలయును. అది లేక మనసంఘము బాగుపడంజాలదు అట్టి యైకమత్యము పొందుటకు ప్రతివాసికిని ప్రేమ భక్తి యవసరమైయున్నది. ఇందు ప్రేమకును భక్తికిని కడుసమీప బాంధవ్యమున్నదనుట నిశ్చయము. పుత్రమిత్రాదుల యందుగల ప్రేమకు ప్రేమయనియు, స్నేహమనియు, దయయనియును, మాతాపితృ దైవములందుండు ప్రేమకు భక్తియనియును దెలియవలసియున్నది. ఇంక సంఘమునందు ప్రేమయు, కరుణయు, భక్తియుం గలిగినగాని సంఘాభివృద్ధికి చాలియుండదు ఇంక తోంగూడ ముఖ్యముగ నీశ్వరభక్తి మన హృదయమున శాఖోపశాఖలుగ విజృంభించి యభివృద్ధి కావలయును. ఈశ్వరభక్తి మనహృదయమున నభివృద్ధికాను కాను ఈశసేవయే దేశసేవయని మన యనుభవమునకు వచ్చును. ఇట్టి యనుభవమును మనము సంపాదించుటకు సరియగు మార్గములనుం గూర్చి యాలోచించుట యత్యావశ్యకము. మనము దేశసేవలో పాల్గొనుటకు మున్ముందు మన స్వకుటుంబమున జననమొందినారమో యాకుటుంబసేవకు మనజీవితములో కొంతభాగమును వినియో

గించుటకు తీర్మానించు కొనినచో, ఆతీర్మాన ఫలితమే మనలను మతసేవలోనికిం గొనిపోయి వదలిపెట్టును. తుదకు మతసేవయే దేశసేవకు మనలను గొంపోయి విడచిపెట్టుటకు సమర్థత గలదై యుండును. పెద్దలు కర్మయోగము, భక్తియోగము, జ్ఞానయోగములను త్రివిధయోగములు బోధించుచుందురు. నిజముగ కుటుంబసేవ, కులసేవ, దేశసేవలను మనము మన జీవితమునందుం జేయంగలిగితిమేని దేవుని దర్శించుటకు వెళ్లుటకిదియు యోగమార్గములలో నొకటిగ బరిగణించదగును. ఉదారబుద్ధిగల వారి ప్రపంచమే యీశ్వర కుటుంబమని సేవజేయుచుందురు. ఇందుదారులనిన యొకరి ప్రత్యుపకారమున కాశించి యుదారమును జూపువారు కారు. ఇందులనుగురించి 'పద్మాకరం దినకరో వికచంకరోతి, చంద్రోవికాసయతి కైరవ చక్రవాళమ్. నాభ్యర్థితో జలధరోపి జలందదాతి, సన్తస్స్వయమ్పరహితే విహితాభియోగాః" పద్మములు వేడుకొనకనే సూర్యుడు ప్రకాశించి పద్మములను వికసింప జేయుచున్నాడు. కలువపూవులు ప్రార్థింపకనే చంద్రుడు వెన్నెలలు వెదజల్లుచున్నాడు. జనులు లంచము లివ్వకనే మేఘుడు వర్షించి జలసమృద్ధి నొసంగుచున్నాడు. కావున నిట్టియుదార పురుషుడగు మానవుడు ప్రత్యుపకారమును గోరకనే యితరులకు సహకారమును జూపవలయుననెడి భర్తృహరివాక్యము గాన నిట్టి యుదారపురుషుల సేవయే ప్రస్తుతము మనసంఘము గోరుచున్నయది. ,, ఉదారచరితానాంతు వసుధైవ కుటుంబకం ' అని పెద్దలు బోధించిరి. ఇంక నెందుగాని యిట్టి యుదారమును జూపకున్నను కన్న

తల్లియందును, తాను జనించిన కులము దేశములందును ముఖ్య
ముగ దయాభక్తులు జూపని మానవుడు వన్నెకెక్కజాలడు.
కన్నతల్లియు, తాను జన్మించిన దేశమును స్వర్గముకంటెను
గొప్పది. ‹‹ అష్టాదశ పురాణానాం, సారంసారం సముద్ధృతమ్
పరోపకారః పుణ్యాయ పాపాయపరపీడనమ్. పరుల కుపకార
మొనర్చినయెడల పుణ్యము. పరుల కపకార మొనర్చిన పాప
ము. ఇదియే యష్టాదశపురాణములలో తరచి చూచిన యెడల
గల సారాంశమని యార్యులు ఘంటాపథముగఁ జాటియున్నార
లు. మఱియును భర్తృహరియు ‹ స్వార్థోయస్య పరార్థయేవ
సపుమానేకస్సతామగ్రణీః › ఇతరులకు మేలుచేయుటయే విధి
యని యెవరట్లు చేయుదురో అట్టివారు సత్పురుషులలో శ్రేష్ఠు
లని నుడివి యున్నారలు. ‹ జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపిగరీ
యసి › అనియును వచించిరి మనము వివేకులమై దానినెల్ల
ననుసరింతుమని యిట్టి మహానీతివాక్యము లెన్నియో మన పూ
ర్వఋషులును, మతాచార్యులును, నగు మహామహులు లిఖిం
చి మన కొరకయి దాచియుంచిరి. ఇట్లు లిఖించుట మనమేలున
కనియే మనము దలఁచుకొన వలయునుకాని వేరుకాదు. మన
మద్దానినియువివేకులమై యాచరించుట మాత్రములేదు. ప్రే
మ, అను రెండక్షరములలో మనము బాగుపడుటయు లేక చె
డుటయుఁ దటస్థపడుచుండును. మంచి చెడుగులను యీ రెంటి
లో మంచిని ప్రేమించినఁ బాగుపడుటయు, చెడుగును ప్రేమిం
చినఁ జెడిపోవుటయు సంప్రాప్తమగుచుండుట లోకవిదితము.
ఇందునుఁబట్టియే ప్రేమయొక్క విలువవచించుటకు వలను పడ

దు. తన శరీరమునందు తన కెంత ప్రేమగలదో యంతటి ప్రేమ
ను సంఘమందు నిడిననాడు సంఘముబాగుపడక పోదని ఘం
టాపథముగఁ జాటవచ్చును. అట్టియుదారమగు ప్రేమయును భ
క్తియును మన సంఘమునందు ప్రబలవలయునని సంఘస్థులనె
ల్లను మఱి మఱి ప్రార్థించు చున్నాడను.

సజ్జనసహవాసము.

అట్టి భక్తిప్రేమలు సంఘముపైఁ గలుగుటకు సత్యమా
ర్గమున నడచుట, ధర్మముల నాచరించుట ప్రాముఖ్యములు.
‹ సత్యంవద › ‹ ధర్మంచర › అనెడు వేదవాక్యములను మన
ము సదా యనుసరించుటకుఁ బ్రయత్నమాచరించవలయును.
ప్రతిమానవుడును వారివారి హృదయమున నుండు దుర్గుణము
లనుఁ గూర్చి యోచించినయెడల వారివారికే ధర్మాధర్మములు
తెలియఁగలవు. దుర్గుణపుంజము లధికముగ పాదుకొనియుండిన
చిరకాలమునుండి యాశ్రయించిన వగుటచే సామాన్యముగఁ
దొలగిఁ పోఁజాలవు. కావున నానాటఁ గొంతకొంతగఁ దగ్గించు
కొనుచు సజ్జనసమ్మతమగు ఋజుమార్గము నలవాటు జేసికొ
నవలయును. అట్టి యలవాటును జేసికొనుటకే సజ్జనులనాశ్ర
యించి సజ్జనులనుఁ బ్రేమించి వారివలనఁ గ్రమక్రమముగ మం
చిమార్గమునకు రావలెను. ఇందునుగురించియే శంకరాచార్యుల
వారు ‹సత్సంగత్వే నిత్సంగత్వం, నిత్సంగత్వే నిర్మోహత్వం, నిర్మో
హత్వే నిశ్చలతత్త్వం నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః › అని బోధించి
యున్నారు. మంచి సహవాసము వలన దుర్గుణములు బోవు

వనియును, తన్మూలముగ నిశ్చలమగు మనస్సు గలుగుననియు, నందువలన జీవన్ముక్తి కలుగు ననియును, దెలియవచ్చుటచే సజ్జన సహవాసము జేయవలయు ననుట యందుగల యావశ్యకతను వేరుగఁ జెప్పనవసరముండదు. సామాన్యముగ లోకులుగూడ సహవాసదోషేణ సద్గుణో భవతు. సహవాసదోషేణ దుర్గుణోభవతు,' అని యనుచుండుట మన మనుదినమును వినుచున్నవాక్యము లే. మనకెప్పుడు దుర్గుణముల స్థానమును సద్గుణము లాక్రమించునో యప్పుడే మనకు మతమునందును దేశీయమునందునుఁ బ్రేమజనించి తీరును. మతప్రేమ మనకెప్పుడుదయించునో యప్పుడే మతోద్ధరణమునకుఁ బట్టుదలతో మానావమానములకు సహించి పనిచేయ గలుగుదుము. అట్టి పట్టుదల మనకేర్పడనప్పుడు దైవము మనల రక్షించుట కెన్నియో కష్టములను బాంబుగుండ్లను మనపై విసరివైచును. ఆపరీక్షయందు మనము నెగ్గినచో దైవము మన విజయమునకుఁ దోడ్పడును. కాన సజ్జన సాంగత్యము వలననే మనకు 'మతమే మనము, మనమే మత' మనుభావము బుట్టవలయును. అట్టి యద్వైత భావమెప్పుడు మనల నావరించునో యది మొదలు మనహృదయము మతోద్ధరణకై వేగిర పడుచుండుట యేగాక మనశక్తికి మించిన త్యాగము చేయుటకునుఁ గూడ సర్వసిద్ధముగా నుండును. ఇట్టి త్యాగ పురుషులెపుడు మనలో విరివిగ బయలువెడలుదురో యానాడే మన మతము శుక్లపక్షచంద్రుని భాతి ప్రకాశించ గలదు. మన మతమును మనము ప్రేమింపక మన మతమునకు గౌరవము కలుగఁ జాలదు.

మన మతము దీనస్థితిఁ జెందుటకుఁ గల ప్రబలకారణముల నరయక వానినిఁ గురించి విచారింపక యున్నంతకాలము మనము నలుగురలోనం దలలు వంచుకొనకఁ దప్పదు. ఎంతకాలమిట్లు మతమునందుగల లోపములను నివారింపఁదగు కారణములను మన మూహింపజాలమో అంతవరకును మతమునకు సదముల మోక్షసామ్రాజ్యము రాదు. కావున మతాభివృద్ధికి పునాది గావించఁ గడంగవలయును. అపుడు గాని మన ప్రయత్నములు సఫలత నందజాలవు.

విద్య.

విద్యలేనిది సజ్జన సహవాసముగాని, సజ్జనసహవాసము లేనిది మతమునందును దేశమునందు ననురాగముగాని భక్తిగాని జనింపనేరదు. కావున విద్యావిషయ మన్నిటికైనను ముఖ్యమైనది. ఇందును గురించి యెంతగ్రంథమైనను వ్రాయఁదగియున్నది. మన సంఘమునందు విద్యయే మిగుల కొఱత యనుటకు సందియము లేదు. మనమతమునందు విద్యలేనందువలననే విద్యవలనఁ గలుగు లాభములు మనవారలకు దూరముందున్నవి. విద్యనుఁ బొందుటకు ప్రతిమనుష్యుడునుఁ బ్రయత్నింపవలయును. తండ్రులు బిడ్డలకు విద్యనేర్పు విషయములో మతము యొక్క కట్టుదిట్టములుగఁ దలంపవలయును. మన పెద్దవారల యశ్రద్ధచే చాలమంది మనలో విద్యావిహీనులైరి. గనుక మనవారికి విద్యలేనిది గౌరవమున మిగుల లోటుగనున్నదనుటకు సందియము లేదు. మన బాలకులలోను యువకుల

లోను విద్యవ్యాపింపక మన మతము ప్రకాశింపనేరదు. విద్యా
వాసనలేని జన్మ మునుపయోగము లేని దనవలయును. మతాభి
వృద్ధికి మూగవానివలన నెంత ప్రయోజనమో విద్యలేని వా
నివలనఁగూడ నంతియే ప్రయోజనము గలదు. విద్యలేని
వాడుగాని, విద్యలేని కులముగాని, విద్యనెఱుంగని దేశముగాని
ప్రపంచమున లేనిదనియే జెప్పనొప్పును. ఏకార్యము సాధింప
వలయుననినను విద్యయేసాధనము. మేడమీదికి బోనెంచినవాఁ
డు నిచ్చెన నెట్లు సాధనముగా గొనునో యట్లే యేకార్యము
నైన సాధింపఁ దలచిన వాఁడు విద్యయను నిచ్చెన నుపయో
గించక నాఫలము నందఁ జాలఁడు. ఇందును గురించి యార్య
వాక్యముఁ గూడ వినుఁడు 'విద్యయొసగును వినయంబు, విన
యమునను బడయుఁ బాత్రత పాత్రతవలన ధనము, ధనము
వలనను ధర్మంబు, దానివలన నైహికాముష్మిక ఫలంబు లం
దునరుఁడు' అని చెప్పిరి. విద్యవినయమును, వివేకమును పెం
పొందఁ జేయుటకుఁ దోడ్పడును. విద్యయెపరియొద్ద నెట్లు నడ
చుకొనఁ దగునో యట్లు నడచుటకు సాయపడి మార్గమును
దోఁపఁజేయును. విద్య ధనమార్జించుటకుఁ దోడ్పడును. విద్య
విచక్షణ బుద్ధితో వివిధధర్మముల నాచరించుటకుఁ ద్రోవఁ
జూపును. వేయేల విద్య యిహపర సుఖములలో గూడ సౌ
ఖ్యములను బడయుటకు మంత్రరాజమై యుండును. విద్యనుఁ
గూర్చి భర్తృహరి 'విద్యానామనరస్య రూపమధికం ప్రచ్ఛ
న్నగుప్తంధనం, విద్యాభోగకరీ యశస్సుఖకరీ విద్యాగురూణాం
గురుః, విద్యాబంధుజనో విదేశగమనే విద్యాపరాదేవతా,

విద్యారాజసుపూజ్యతే నహిధనం విద్యావిహీనః పశుః' విద్య
లేనివానికంటెను విద్యఁగలవానికి రూపమధికము. విద్యగలవా
డెచట ధనము కావలయునని దలంచునో యచట ధనము స
మకూడును. విద్యసుఖములను సమకూర్చును. విద్యకీర్తిని నలు
దెసల వ్యాపింపఁ జేయును. విద్య విదేశములందు గురువు వలె
ను, బంధువు వలెను నాదరించును. విద్యగలవారిని చక్రవర్తు
లు సైతము పూజింతురు. విద్యలేనివాడు రెండు కాళ్లు గలిగిన
పశువువంటివాడు.' అని చెప్పియే యున్నాఁడు. ఈవిద్య మరల
రెండువిధములుగ విభజింపవచ్చును, అది ఐహికవిద్య, ఆము
ష్మిక విద్యయను పేర్లఁబరగుచుండును. పరలోకవిద్యను సాధిం
చుటకు గురుమూలముననే గాని సాధ్యముగాదు. ఐహిక విద్య
యందు మరల నరువదినాల్గుకళలని విభజింపఁబడి యున్నది.
విద్యలరువది నాల్గున్నను నందు సద్విద్యలని కొన్నియు, దుర్వి
ద్యలని కొన్నియు రెండువిభాగము లేర్పడి యున్నయవి. మన
ము సద్విద్యలనే యభ్యసింపవలయును. మన మేపాటైననుఁబడి
తుదకు బిక్షముసెత్తియైనను విద్యనుగ్రహింపఁ దగును.
అందు ప్రస్తుత మాంగ్లేయవిద్య ధనికులు దప్ప నితరులకు
సులభసాధ్యముగ సంపాదింపఁదగినది కాదు. అందు మనకు
ముఖ్యావశ్యకమగు జాతీయవిద్య నభ్యసించుటకు మనకంత
కష్టనష్టములుండవు. మానవుఁడుగా బుట్టి విద్యనుఁ బొందక పో
యినచో వాని జీవితయాత్ర మిగుల కష్టములకులోనుగాకఁ
దప్పదు. జాతీయవిద్య ప్రతివ్యక్తియుఁ బొంద వీలుగలది. అం
తగా ధనమునుగూడ వెచ్చింప నవసరముండదు. శ్రద్ధనుమా

త్రము బూనియుండు టవసరము. బిడ్డలయందు తల్లిదండ్రాదులు మిగుల జాగరూకతతో విద్యాబుద్ధులు నేర్పుటకు సమకట్ట వలయును. జాతీయ విద్యకైన నితరులమీఁద నెప్పుడు నాధారపడక స్వశక్తిమీఁదనే యాధారపడి విద్యాభివృద్ధికై వలయు సన్నాహములను మాత్ర మెప్పుడును వదలఁగూడదు. మనమత గ్రంథములును మతగ్రంథకర్తల చరిత్రములును మతోద్ధారకుల జీవితములును పరిశ్రమగ్రంథములు మొదలగునవి మన మూలాగ్రముగఁ దెలిసికొనక మనమతరహస్యము లేమాత్రమును మనకుఁ దెలియఁజాలవు. అన్యమత ఖండనములు మనకుఁ బనిలేదు. మన మత పాలనము మనకు ముఖ్యమైనది. కావున మన మతమునందుగల స్థితిగతులను దెలిసికొనుటకైయే మనము ముఖ్యముగ జదువుకొనవలసి యున్నది. కులపురాణము లందరి కున్నట్లే మనకును దేవాంగ పురాణమున్నయది. కొందరు పురాణములలోని కథలన్నియుఁ గల్పితములనుచుందురు. మఱికొందరు జరుగక వ్రాయఁబడవు గాన నవి జరిగినవే యందురు. ఇందులకు రెండు పక్షములవారును వారివారికిఁదగు ప్రమాణజాలములఁ గురిపింతురు. కల్పితమైనంగానిండు. కాకపోయిన పోనిండు, మొత్తము మీఁద యిఁకంతయు మనుష్యులమగు మనమవివేకులమై యన్యాయములకులోనై చతుష్పాత్తుల విధమున మసలక వివేకముతో మన యభివృద్ధికై విలువగల గ్రంథరాజములు వారెన్నియో శ్రమలకులోనై 'పరోపకారార్థ మిదంశరీరం' అనెడు నార్యోక్తి ననుసరించి మహానుభావులగు మహర్షులును, మతకర్తలును రచించిరి. మనపూర్వ

లిట్టి రచనకుఁ బూనకుండిన మనమతము లిప్పటికంటెను చాల వెనుకబడి యుండుననుటకు సందియము లేదు. వెనుకబడుట లేమి యన్యమతముల బారిఁబడి ప్రాణావశిష్టములయి యుండెడివి. ఇన్ని విషయములకును విద్య లేకున్న నే ప్రపంచ విషయమును లేదు. కావున ముఖ్యముగ మనలో విద్యవిశేషించి తగ్గియున్నదనుట యతిశయోక్తి గాఁజాలదు. మన సంఘమున్ని ప్రయత్నముల కన్నను ముందుగ విద్యాలోపమును దీర్పసమకట్ట వలయును.

స్త్రీ విద్య.

ఏసంఘమునఁగాని విద్యను పురుషులు మాత్రమే నేర్చి స్త్రీలకు లేకుండఁజేయుట వలన సంఘబలము క్షీణించుట నిక్కువము. పురుషులతో బాటు స్త్రీలకును విద్యగరపుట సంఘశ్రేయమునకు మూలము. సంసారమను శకటమునకు భార్యాభర్తలను చక్రద్వయములు గలిగియుండును. ఈచక్రద్వయమునం దేది లోపముగ నున్నను ఆశకటము సక్రమమార్గముగ నడువఁజాలదు. ఒక పక్షికి రెండురెక్కలుండవలయును గదా? అందొకటి ఖండింపఁబడిన యెడల నాపక్షి యొక రెక్కతో నెగిరి తాఁ దలంచిన తావున కెగ్గుజనలేక మార్గమధ్యమందు గూలునో యట్లే సంసారమను పక్షికిగూడ భార్యాభర్తలను పక్షద్వయమునం దొకదానికి భిన్నము గలిగినయెడల నాసంసారము సక్రమమార్గమున నడువజాలదు. కొందరు స్త్రీలకు విద్యనేర్పిన యెడల వారు విటులకు దొంగజాబులను వ్రా

యుటకుఁ దప్ప నింకొకదాని కుపయోగింపదను వారుగూడ ప్రతిసంఘమునందును గలరు. అట్లుదలంచుట కేవల మవివేకము గాని వేరుకాదు. పోనిండు అవ్యాదియే నిక్కువమని యనుకొందమనిన చదువుకున్న స్త్రీలకంటెను చదువు బొత్తిగ లేని వారి యందుగూడ యట్టివ్యభిచార దుర్గుణము లినుమడించి యుండుట మనకన్నులారఁ గాంచుచు చెవులార వినుచునే యున్నారము. కావున నిట్టి వికటవాదములనుఁ బెంచుకొని స్త్రీలను విద్యాశూన్యలను గావించుట మిగుల పక్షపాతమును ద్రోహముననుటకు సందియమే మాత్రమును లేదు. పూర్వము స్త్రీలు చక్కగ చదివికొని యున్నట్టు లనేక నిదర్శనములు గనుపడుచున్నవి. సీత ఉపనిషత్తులను చెప్పియున్నది. అనసూయ మొదలగు మహాపతివ్రతలు మిక్కిలి విదుషీమణులయి మహాపతివ్రతలయి మహాకీర్తి నార్జించినట్లు మన పురాణములే సాక్ష్యములుగ నున్నయవి. దేశచరిత్రములను దిలకించిన యెడల రాణీసంయుక్త తారాభాయి మొదలగువారు మహారాణులై రాజ్యపరిపాలనమునుఁ గూడ సక్రమముగ నడిపినవా రనేకులు గలరు. వేదములు, పురాణములు, శాస్త్రములు, దేశచరిత్రలు, శాసనములు దెలిపి యుండని నేరములను మనము నిర్నిమిత్తముగ స్త్రీలపైఁ బ్రయోగించి వారిని విద్యావంతుల జేయకుండుట మహాపాపము. మన దేశమున పురుషులతోఁ బాటు స్త్రీవిద్య యెపుడభివృద్ధి జెందునో అపుడే మనదేశ మితరదేశములతో తులదూగ గలదనుట నిర్వివాదాంశము. కాన మన కులమునందు పురుషులతోఁ బాటు స్త్రీలకును విద్యనేర్పించుట

కు సంఘము సంపూర్ణ ప్రయత్న మాచరించ వలయు ననుట ముఖ్యము.

అవశ్యకమగు విద్యలేవి ?

సంఘమునందు స్త్రీపురుషులు విద్యనభ్యసింప వలయు ననియు, అందువలన సంఘము బాగుపడ గలదనియునుఁ జెప్పి యుంటిని గదా ! అందు. మన సంఘమున కత్యావశ్యకముగ కావలసిన విద్య లెవ్వి యనుటలో కొందరు భిన్నాభిప్రాయు లయ్యెదరేమో! సంఘము నందుండు బాలకులు వారిశక్తిననుసరించి యాంగ్లేయ విద్యలం జదివి యుద్యోగాదుల జేయ నెంచి శక్తిగలవార లట్లే జేయుట సమంజసము. అందును కొందరు బుద్ధిమంతులు మన దేశమున జీర్ణించిపోయిన సంస్కృతవాణి నభ్యసించి యందుపండితులయి యాభాషయందుఁగల సకల గ్రంథములనుపఠించి మనమతాభివృద్ధికిం దోడ్పడుట ముఖ్యవిధి యని నొక్కి చెప్పవలసియున్నది. అందుఁగల సర్వకలలలో నొక్కొకరు వారివారి కిష్టమైన శాస్త్రముల నభ్యసించుటకుఁ దగు ననుకూలములను సంఘము వా రేర్పరుపవలయును. తక్కిన వారు మన దేశభాషలయందు ఆయా దేశకాలోచితముగ సాధారణ జ్ఞానము లలవడువరకునైన జదివితీరవలయును. మన యదృష్టము బాగుండి యుండినయెడల కీర్తిశేషులగు గోపాలకృష్ణ గోఖలేగారు ప్రవేశపెట్టిన నిర్బంధవిద్యాశాసనము అములునకు వచ్చియుండెడిది. మన దురదృష్ట వశమున యాబిల్లు ప్యాసుకాకున్నయది. ఎట్లుండినను మనకులము వా

రయినను పలువురుగూడి యట్టి నిర్బంధ విధాన విద్యను బాల బాలికలకుఁ జెప్పించుట ముఖ్యావసరము. ఇంతటితో చాలదు. ఇంకొక ముఖ్యవిషయమున్నది. మన కులవృత్తికిఁ దగు పరిశ్రమ విద్యలు మనసంఘమునకు ముఖ్యములో ముఖ్యమని చెప్పవలసి యున్నది. అందుననే మనసంఘజీవన మాధారపడి యున్నది. అందు సీమదేశముల వ్యాపారమును సాధ్యమగు నంతవరకుఁ దగ్గించి మన దేశీయులకుఁ దగు ఖద్దరు మొదలగు పరిశ్రమలను అభివృద్ధికి దేవలసిన ముఖ్యాంశమును నే జెప్ప వలసిన విషయముగాదు. ప్రకృతకాలమున ననేక విధములగు నేతపరిశ్రమలు, రంగుల పరిశ్రమలు మొదలగు లాభకరములగు పనులుగలవు. అయ్యవి మనవారు మరచి పోయిరి. పూర్వ కాలమున మన యాంధ్రదేశవాసులచే జేయబడిన పనులు ప్రప్రపంచాతీతములని చెప్పఁబడి యున్నట్లు కొన్ని గ్రంథము లుగ్గడించుచున్నవి. మన యాంధ్రావనిలో జేరినట్టియు నాజన్మస్థాన మగునట్టియు మాందరపాక మాన్యుల్లోన్ల 500 వత్సరములనాడు రచించిన తారాశశాంకాది గ్రంథములలో 'పస మించు మాదరపాక శల్లాలతో', తారచంద్రునికి జలకమాడించి తడియొత్తినటు లుత్కర్షగా చెప్పియుండినందున మన పూర్వులు నేతపరిశ్రమ యందెంత నేర్పరులై యుండిరో తెలియుచున్నది.

అట్టి యుత్కృష్టత మరల మన సంఘమున పరిశ్రమవిద్యలలవడుటచేతనే గలుగ వలసియున్నది. కావున సంఘనాయకులు ముందునకువచ్చి మన సంఘమందు వివిధవిద్యలనుఁ

బాలబాలికలకు నేర్పి సంఘమును ముందునకు దెత్తురని మరి మరి హెచ్చరించుచున్నాఁడను.

ధ న ము.

ఏవిద్య కావలెనన్నను ఏకుల మభివృద్ధి కావలయు ననినను, ఏసంస్థ బాగుపడ వలయుననినను, ముఖ్యముగ కావలసినది ధనము. ఇది లేక గవ్వకూడ జరుగదు. 'ధనములేని వాడు. పోకజేయులేఁడు' అను నది మన పూర్వులు బాలశిక్షయను గ్రంథమునందే బాలకులచే వల్లింపఁ జేయుచుండిరి. 'ధనమూలమిదం జగత్' అను నార్యోక్తికూడ నియ్యదియే దెలుపును. ఇతర సంఘముల కన్నను మన సంఘమున ధనహీనులు లెక్కకు మిక్కిలిగా నుండుట నిజము. దారిద్ర్యదేవత మనకులము వారి వెంటనంటి పరుగులిడు చున్నయది. ఏ కొలదిమందిలోనో తప్ప మిగిలిన వారందరును యీ దేవతకు బలియగుచున్నవారు. ఇంతయేల? మనవారిని దారిద్ర్య దేవత వరించినదని వ్రాయక దప్పినది కాదు. దారిద్ర్య మహిమ మనకందరకును విదితమై యున్నది. 'మాతా నిందతి నాభినందతి పితా భ్రాతా న సంభాషతే భృత్యః కుప్యతి నానుగచ్ఛతి సుతః, కాంతా చ నాలింగతే, అర్థప్రార్థన శంకయా న కురుతే హ్యాలాపమాత్రం సుహృత్. తస్మాదర్థ ముపార్జయ ప్రియసఖే అర్థేన సర్వేవశాః' ప్రపంచమున మానవునకు ధనము లేక నేమియు జరుగదు. ధనములేనివాని యవస్థను వ్రాయుటకు నాకు సాధ్యపడఁ జాలదు. ధనము సంపాదింపఁ జాలని వానిని కన్నతల్లికూడ చీ

వాఁట్లు బెట్టును. తండ్రిహీనముగఁ జూచును. అన్నదమ్ములు పలు
కనే పలుకరు. ఒకవేళ పలుకరించినను యాపలుకులు ములు
కులవలె నుండును. సేవకులు చెప్పినట్లు పనిఁజేయరు. బిడ్డ
లేమాత్రము వాని మాటలను వినరు. ఇక నగ్నిసాక్షిగ వివా
హమాడిన భార్యయు సుమతిశతకములో నుడివినట్లు ‘గడనఁ
గల మగనిఁజూచిన, నడుగడుగున మడుఁగులిడుదు, రతివలు ద
మలో, గడనుడుగు మగనిఁజూచిన, నడపీనుఁగ వచ్చెననుచు,
నగుదురు’ అని స్పష్టముగ వాక్రుచ్చియున్నాఁడు. అట్లే లోక
నడవడులు గూడఁ గలవు భర్త ధనహీనుడగుటచే భార్యభర్త
కుఁ జూపవలసిన గౌరవమునుఁ జూపదు. ఆప్తులగు స్నేహితు
లుగూడ తమ ముఖముఁజూపిన ధనమెక్కడ నడుగుదురో
యనుభీతివలనఁ జూచియుఁ జూడని వారిపగిదిఁ దప్పించుకొని
పోవుచుందురు. ధనములేక పోవుటచే నిన్నియవస్థలకు లోను
గావలసియుండును. మానవుఁడు ధనముసంపాదించక పోయిన
తరువాత నలుగురిలో లెక్కలోనికిరాఁడు. మనకందరికి నందు
బాటులోనుండు సుమతిశతకముఁజెప్పిన కవీశ్వరుఁడే ‘వేసరపు
జాతిగానీ, వీసముదాఁ జేయనట్టి, వ్యర్థుఁడుగానీ, దాసికొడుకైన
గానీ, కాసులుగల వాఁడెరాజు గదరా’ యని వచించి యు
న్నాఁడు. ఇది మనకందరకు ననుభవైకవేద్యమై యున్నది.
‘వరంవనం వ్యాఘ్రగజేంద్రసేవితం, ద్రుమాలయం పక్వఫలాం
బుభోజనం, తృణానుశయ్యా పరిధానవల్కలం, నబంధుమధ్యే
ధనహీనజీవనం’ బంధువులకు మధ్యతినుటకుఁ తిండియును,
కట్టుకొనుటకు బట్టయు లేక యవమానము సహించుటకన్నను

యడవిలోనుండుట యుత్తమమని యొక మహాకవి వచించి
యున్నాఁడు. అట్టి దరిద్రుఁ డూరనుండుటకన్న నరణ్యమున నుం
డిన సుఖమనియు, ఏనుఁగులు, పులులు, మొదలగు నడవిమృగ
ములే స్నేహితులనియు, కాలానుగుణ్యముగ ఫలించుఫలములే
యాహారమనియు, దర్భాది తృణ జాలములే పరుపులు మొద
లగునవి యనియు నిట్టి వెన్నియో వేలకు వేలు దారిద్ర్యమును
గూర్చి మహాకవులు వర్ణించిన వర్ణనములగపడుచున్నవి.
ఇదంతయు మనమించుక యాలోచించి చూచినయెడల య
దార్థమని దోచక మానదు. మనము ధనమార్జించు విష
యమునను వ్యయముచేయు విషయమునను చాలవర కితర
మతముల వారినిఁ జూచి నేర్చుకొనవలసి యున్నది. మన ఆదా
యమునకుఁ దగిన వ్యయము చేయుటలేదు. కొన్నిసమయము
లందు ‘అప్పుగొని సేయువిభవము’ అను నీతిని మరచి ఋ
ణములను గావించి చిక్కుల పాలగుచున్న వారల ననేకులఁ
గాంచుచున్నారము. ఆవ్యయముగూడ సద్వినియోగము గాక
నితరదుర్వినియోగముల వ్యయమే యెందును సంఘమున నధిక
గ నున్నదనుటలో నేమాత్ర మతిశయోక్తిగాదు. మనమతా
భ్యుదయమునకు ముఖ్యముగ వివిధపరిశ్రమల మూలమునను
ధనము ధర్మమార్గమున సేకరించి తగు యభివృద్ధి మార్గ
ములకు వ్యయమాచరించుటకు మతస్థులందరును నేర్చికొనవ
లసియున్నది. ధనమార్జించుట యధర్మముకాదు. ‘ధనమా
ర్జయ కాకుత్స ధనమూలమిదంజగత్’ యోగ వాసిష్ఠము.

'ఓ రామా! జగమంతయు ధనమూలమున నడచుచుండును. కావున నీవు ధనము నార్జించుము' అని వసిష్ఠులు శ్రీరామునకు బోధించెను. కడకు సర్వసంగపరిత్యాగ మాచరించిన వేమనగూడ తన నీతిపద్యములయందు 'ఇహము సాధింపను హేమమిద్య' అని వచించియున్నాడు. లోకము ధనము నార్జించుటకే గదా యాబాలగోపాలము బలుపాట్లు పడుట. కావున లోకవ్యాపారమునకు మిగుల ముఖ్యమగు ధనమును వర్ణింప నెవరితరము! ధనహీనులకు జీవితము గడచుటయే బహుకష్టము. ధనసంపన్నులు గల కులముగాని, మతముగాని, దేశముగాని వన్నెకెక్కుట మనము జూచుచునే యున్నారము గదా! అయినను ధర్మమార్గమున నొకరిని వంచింపక సంపాదించుటయే శ్రేయము. అట్టి ధనమును, ధనవంతులే సంఘముల నభివృద్ధికిఁ దేగలవారు. ప్రస్తుత మిట్టి ధనవంతుల కొరకే మనసంఘ మెదురు చూచు చున్నయది.

ఆరోగ్యము.

కేవలధనమును, విద్యయు నున్నంతనే సంఘము యొక్క లోపములెల్లఁ దీరజాలునా? తీరజాలదు. ఇంతతోఁబాటు ఆరోగ్యముగ నుండవలయును. ఇందును మనసంఘము వెనుకఁబడియుండుట శోచనీయము. ఇతర సంఘములలో నుండు వారల యారోగ్యమున కంటెను మనసంఘము వారలయందు

యారోగ్యము తగ్గుట కనేక కారణము లున్నయవి. మొదటిది విద్యాలోపము. రెండవది ధనలోపము. ధనము లేనిది యారోగ్యకరములగు గృహవసతు లెట్లు లభించును? ఇదియునుఁగాక నితర సంఘములకన్నను మన సంఘమున నారోగ్య విధానములు చెడుటకు గారణమొకటి గలదు. అయ్యది మనకులవృత్తి యగు పరిశ్రమాది విద్యలు. రంగుల పరిశ్రమ నూలునకు రంగులు వేయుట, గంజి వేయుట, మొదలగు పరిశ్రమలవలన మన మితరుల కన్నను రెండింతల జాగ్రతతో మన గృహములను, బాలబాలికలనుఁ గాపాడు కొనవలసి యున్నది. అట్లని పరిశ్రమలను మానుకొనుమని చెప్పునట్లు తలంచెద రేమో? మన జీవితమే యద్దానిపై యాధారపడి యున్నందున వాటిని నిర్వహించుట యందు పరిశుభ్రముగ నుండవలయునని నాయభిప్రాయము. ఆరోగ్యమును గాపాడుకొనకున్న నే కార్యములాచరించుటకు నోపిక గలుగఁజాలదు. 'ఆరోగ్యమును కాపాడుకొనుటకు మేమేమి భాగ్యవంతులమా! యని కొందరనక మానరు. ఇందులకు భాగ్యమేమాత్ర మావశ్యకము లేదు. మన మెన్నియో మేడలయందుండు పరిశుభ్రమున కన్నను పర్ణకుటీరములయందు గల పరిశుభ్రతను కనులారగాంచి సంతసించుచున్నారము. భాగ్యవంతులకన్నను బీదలయందు పరిశుభ్రమును గాంచుచున్నారము. తాముండు పర్ణశాలలైనను మురుగుడు పదార్థములు మొదలగునవి చేరనీయక విలక్షణముగ గోమయముతో నలికి ముగ్గులను బెట్టుకొనుచుండిన వారినెందరిని మన కనులారఁ గాంచుచుండలేదు. ఏధర్మమాచరించ

వలయుననినను ముఖ్యముగ శరీరముండియే గావలయును. శరీరము లేక నేపనియునుఁ జేయఁజాలము. కావుననే 'శరీరమాద్యంఖలు ధర్మసాధన' మని మహాత్ములు జెప్పియున్నారలు. ఆహార విషయములలోఁ గూడ ఆరోగ్యకరాహారములను స్వీకరించుట ముఖ్యావశ్యకము. పానాదిదూషణ వస్తువుల జోలికిఁ బోవుట యారోగ్యమారణమే గాక మహాపాతకమని మన పూర్వ ఋష్యాదులు వ్రాక్రుచ్చి యున్నారలు. ఆవిషయమునఁ గూడ మన సంఘము ముఖ్యముగ నాలోచింపఁ దగియున్నది. మహామహులగు దేవలవంశమునఁ బుట్టి కులీనులమై యున్న మన సంఘమున కిది యొక గొప్ప కళంకమని గూడ హెచ్చరించక నుండ జాలకున్నాఁడను.

గురువులు.

ఏవిషయమును నేర్చుకొన వలయుననినను, ఏవిద్య నాచరణయందు బెట్టుకొనవలయుననినను, గురువు లేకున్న నావిషయములు సంఘస్తులకు పట్టుబడఁజాలవు. మతసేవకులకు గురుశిక్షయత్యవసరము. గురుశిక్షఁ నొందక వినయ వివేకాది లక్షణము లలవడఁజాలవు. 'స్వవర్ణాశ్రమ ధర్మేణ తపసాగురు తోషణాత్, సాధనం ప్రభవేత్పుంసాం, వివేకాది చతుష్టయం' అని యార్యవాక్యము గలదు. స్వవర్ణాశ్రమ ధర్మములను వదలఁగూడదు. గురుద్రోహులు కాఁగూడదు. గురువులను సంతోష పరచవలయును. 'కృషితో నాస్తిదుర్భిక్షం, జపతో నాస్తిపాతక' మను నీతిని మన మనుసరించ వలయును.

ఏదోకృషి నాచరించుకొనక జీవితము జరుగదు గదా? 'కూడువదలిన ప్రాణంబుఁ గూడ వదలు' నను గురు గీతావాక్యమును మనము జ్ఞాపకమునకుఁ దెచ్చికొన వలయును. మనము చేయుచున్న కృషియం దెన్నియో పాపములాశ్రయించి యున్నవి. పాపములు భంజకమగుటకు పరమౌషధము భగవన్నామ జపఖడ్గముగాక వేరు లేదనుట నిర్వివాదము. భగవంతున కనంతనామములును, అనంతములగు విషయములును గలవు. మనమే నామముతోనయినను బిలువవచ్చును, ప్రార్థింపవచ్చును. కాని యన్నిటిలో తానుమహా పండితుఁడయినను గురూపదేశముఁ బొందితీరవలయును. గురుబలము లేక మతముగాని, యే యితరసంస్థగాని యభివృద్ధికి రాఁజాలదు. భారతమునఁ జూడుడు. గురుభక్తిచే యేకలవ్యుఁడను నెఱుకల వాఁడు గొప్ప ధనుర్విద్యను సంపాదించి పాండవ మధ్యముండగు నర్జుననిఁగూడ జయించిన కథను మన మనుదినమునుఁ జదువుచున్నదే కదా? గురువులలో బాధగురువులు, బోధగురువులు నని రెండు తెగలవారు గలరు. బాధగురువులను శరణు జొచ్చుటవలన బాధలేగాని ప్రయోజన మావంతయు లేదు. వారినిఁ గొలుచుటలుఁగాని పూజించుటలుఁగాని మానుకొన వలయును. ఇదివరకు వారు గురువులుగా నుండినను వారిని మనము వదలుటవలనఁ దప్పుగాని పాపముగాని రాఁజాలదు. గురువులకును శిష్యులకును నడచుకొనఁదగిన పద్ధతులు గొన్నియును, నడచుకొనఁదగనివి కొన్నియును మహాఋష్యాదులు పూర్వమే లిఖించి యున్నారలు. గురువులుగాని, శిష్యులుఁగాని ఆయాపద్ధతు

లను మీరి నడచుకొనిరేని శిక్షార్హులగుట కావంతయు సందేహము లేదు. ‘శిష్యులను శిక్షించుటకు గురువులుగలరు గదా? గురువులు తప్పుదారిం ద్రొక్కినవారిని శిక్షించువారలెవరు? వారు శిక్షార్హులగుదురాయని మనము సంశయ పడవచ్చును.

‘గురుంవా బాలవృద్ధౌవా బ్రాహ్మణంవా బహుశ్రుతమ్. ఆతతాయిన మాయాంతం, హన్యాదేవా విచారయన్’ అని మనువు చెప్పియున్నాడు. దుష్టులగు వారెంతటి మహనీయులయినను వారినిఁ దప్పక దండించి తీరవలయునని చెప్పిరి. గురువులను శిక్షించునపుడు ‘గురోరప్యవలిప్తస్య, కార్యాకార్య మజానతః, ఉత్పథం ప్రతిపన్నస్య, న్యాయంభవతి శాసనం’ మంచి చెడ్డలుఁ దెలియక, కన్నులుఁ గానక గర్వమున సంచరించెడు గురువును శిక్షింపవచ్చును. అని మహాభారత వచనముఁ గలదు. కావున గురువులనుఁ బోషించు వారందరును గుమిఁజేరి న్యాయాన్యాయములను గూర్చి నిష్పక్షపాతముగ యోచించి చేరిన మహాసభలో నాలుగింట మూఁడు భాగముల వారెట్లు తీర్మానింతురో యాతీర్మాన ఫలితమును గురువుల కన్వయింపఁ జేయవలయును. అందువలనఁ బాధ మేమాత్రమును సంఘమునకుఁ జేరదని యార్యుల వాక్యములు సాక్ష్యములయి యున్నయవి. గురువులనుఁ బోషించుటకును, శిక్షించుటకును సంఘమెప్పుడుగాని తగినదై యున్నది. సంఘగౌరవమునుఁ గాపాడుటకును సంఘబల మభివృద్ధిఁ గావించుటకును గురువులుసదా తోడ్పడుచుండ వలయును. నిరంతరమును మ

సమస్తాచార్యుల వీక్షణము సంఘాభ్యుదయమునందే లగ్నమై యుండవలయును. ‘గురోర్గురుః జగద్గురు’ వను మహావాక్యమునుఁ దలంపునకుఁ దెచ్చుకొని దైవబలము నార్జించుటలో నశ్రద్ధఁ బూనఁదగదు.

బోధగురువులను శరణుజొచ్చుటయేగాక కొంతకాలము మతసేవకుల శిక్షణమునుగూడఁ బొందవలయును. ‘మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ’ అనుమహావాక్యములను మతాచార్యులవద్ద శిక్షణమును బొందియే తీరవలయును. గురునింద యెంతటి గొప్పవారికయిననుఁ గూడదు. గురుసేవ నెట్టివారయినను వదలఁగూడదు. గురువుల యాజ్ఞననుసరింపకున్న మతమెప్పటికిని ముందునకు రాఁజాలదు. గురువులనిన సామాన్యులుగారు. గురువు లెప్పుడును మనస్సును విషయ వాంఛలయందుఁ బ్రవేశింపఁ జేయక సర్వకాల సర్వావస్థల యందును పరమాత్మయందు లీనముఁ జేసియుండు టావశ్యకము. అట్టివారికి దైవ బలముండును. గురువులనే కాదు దైవభక్తిగలవారి నెవరినయినను వారి హృదయములను నొప్పింపరాదు. ‘సాధుసజ్జన సంతాపంకి మాశ్చర్యం కుల క్షయః’ సాధుసజ్జనుల మనస్సున దుఃఖమునుఁ గలిగించిన వాఁడు తాము నాశనమగుటయేఁ గాక వారికులముఁ గూడ నభివృద్ధికి రాదని యార్యోక్తిగలదు.

‘గుశబ్దస్త్వంధకారస్యాత్, రుశబ్దస్తన్నిరోధకః. అంధకార నిరోధత్వాత్. గురురిత్యభిధీయతే’ గురువు శిష్యుని

యొక్క యజ్ఞానాంధకారమును విజ్ఞానబోధచే వినాశముఁ జేసి భక్తినిఁ జనించు నటులొనర్చి తద్వారా హృదయమందుండు చెడ్డ తలంపులను నాశన మొనరించి జగద్గురువగు దేవునిదయకుఁ బాత్రుడగు విధమునఁ జేయును. గురువు దేవునకును మనకును మధ్యవర్తియని భావించ వలయును. ‘గుకారశ్చ గుణాతీతో, రుకారో రూపవర్జితః’ మొట్టమొదట (గు) అను నక్షరము గుణాతీతమైన పరమాత్మయనియు, రెండవదియగు (రు) అను నక్షరము రూపవర్జితము కాబట్టి గుణాతీతరూప వివర్జిత తత్వమే గురువని చెప్పఁబడును. ‘పతిహీనా యథానారీ, మాతృహీనాయథాశిశుః, గురుహీనస్తథాప్రాణీ, తస్యజన్మనిరర్థకమ్.’ భర్తలేని స్త్రీయును, తల్లిలేని బిడ్డయును, గురువు లేని శిష్యుఁడును ప్రపంచమున సార్థకముగాఁ జీవితమునుఁ గడుపఁజాలరు. గనుక వీరి జన్మము నిరర్థకమని యార్యవాక్యముఁ గలదు. మతగురువులు మన కెంతయుఁ బూజనీయులు. మతగురువులు కాలచక్రము యొక్క మార్పులనుఁ బరిశీలించి మతోద్ధరణకుఁ దీవ్రప్రచారములు సాగించుచు వసతిగల ప్రదేశములలో మతసేవాశ్రమములును స్థాపించి సక్రమ నిబంధనలు నియమించి మతోద్ధరణమునకును, అత్యావశ్యకమగు విద్యయందు మతసేవకులనుఁ దయారగునట్లు చేయుబాధ్యత గురువులదై యున్నయది. ఎల్లప్పుడు నితరకార్యాసక్తులుఁగాక మతోద్ధరణకుఁ దమ జీవితములను వినియోగించుట యే మతాచార్యుల కర్తవ్యము. మతాభ్యుదయమునకుఁ దోడ్పడని గురువుల వలన మతమునకుఁగాని, మనకుఁగాని లాభము లేదు. కా

లముయొక్క మార్పులను గమనించి మతోద్ధరణమునకే యే కాలమున నెట్లు మెలంగవలయునో, ఏదిసహకారియో, ఏది యుపకారియో తెలిసి మతోద్ధరణఁ జేయుటకే మతగురువు లేర్పడిరి. మతగురువులము మేమని చెప్పుచు, బాహ్యలక్షణములతో నొప్పుచు, పాదకానుకలు చెల్లించుమని రొప్పుచు మతోద్ధరణమునకుఁ జాలని గురువులు గురువులు కారు. మతాభివృద్ధికి దేశకాలపాత్రల నెరింగి యభివృద్ధికిం దెచ్చు భారమంతయును సంఘము వారలకంటెను గురువులకుఁ దీరని బాధ్యతమై యున్నయది. మతాభివృద్ధికిఁగాని మతవినాశమునకుఁగాని మతగురువులే బాధ్యులు. తమ బాధ్యతలకు దూరులయిన మతగురువులు గురునామమున కర్హులుగారు. అట్టివారలను గురువులని ప్రజలు పూజింపఁజనదు. మతగురువు లెప్పుడును జనులను పురికొల్పుచు మతోద్ధరణకు ముందడుగు వేయుచుండవలయును. అట్టివారే పూర్వము జెప్పినగురువులగుదురు.

గురువులు తమ బాధ్యతను వదలి మతోద్ధరణమునకుఁ గాని పనిచేయునపుడు మనమందరము నట్టియవకాశమునుఁ జారవిడువఁ గూడదు. అట్టి తరుణ మెపుడు గలుగునో యని హెచ్చరికతో నిరీక్షించు చుండవలయును. అట్టి సమయమున సంఘమెల్లను జేరి మతోద్ధరణమునకుఁ దగిన వారిని గురువుగ నిర్ణయించినను నిర్ణయింప వచ్చును.

వేదాంతకూటములు.

మనవారిలో వేదాంతగురువుల నాదరించు నాచారము మితికి మీఱియున్నది. ఈకాలమున నేఁడూ కాని వేదాంత మతాచరణ కడుసులభమని యనేకులు వేదాంతమతమే శరణ్యమని తలంచుచున్నారు. వేదాంత మతాచరణ మాచరించువారు మాత్రము వేయింటి కొక్కరయిన నుందురాయన నదియును సందియమే. ఈవేదాంతకూటములు మితికి మీఱి పోవుచున్నయవి. ఇందు నతి బాహ్యములగు ననేక దురాచారములావరించి యద్వైతమును మాటకే కళంకము నాపాదింపఁ జేయుచున్నవి. ఈవేదాంత కూటములలోని వారిలో ననేకులు కొన్ని యర్థముగాని పద్యములను, పాటలను చదువుకొన్నను నెట్లో వల్లించి యుందురు. చదువుకొనిన వారుఁ గూడ వీరికి తృప్తికరముగ సమాధానము చెప్పఁజాలరు. వీరివ్యవహారమంతయుఁ దలకువేసిన మొలకును మొలకువేసిన దలకును అను సామెతచొప్పున విపరీత వాగ్వాదములతో నిండియుండును, విత్తుముందా? చెట్టుముందా?, యను కుయుక్తివిధానములలో నారితేరియుందురు. ఇట్లు వ్రాయుటచే వేదాంతమతమును దూషణముఁజేయుచున్నానని యభిప్రాయ పడఁబోకుఁడు. వేదాంతమన్నిన నాకును పూర్ణ విశ్వాసముఁ గలదు. కావున నిప్పుడాచరణ యందుండు పానశాలల ననుకరించు మతములను మాత్రమే నేను నిరసించుచున్నాఁడను. మఱియు నీవేదాంతమతమును శాస్త్రసమ్మతముగ నాచరణలోఁ జూపనేరని సమూహ మమితముగఁ బెరిగి పోవుచున్నది.

వీరిని సత్క్రమమార్గమున నడుపుటకు వేదాంత మతాచార్యులు నిదురించుచున్నారు. మతాచార్యులు వారికాల మంతయును వారికానుకల వసూళ్లకే వినియోగించుచున్నారు. వేదాంత మతగురువులలోఁ జనువురాని గురువులు చాలమంది యనుదినము నభివృద్ధిఁ గాంచుచున్నారు. అందువలన వేదాంతమును పేరుకే మిగుల కళంక మావహిల్లుచున్నయది. కనుక నికనయిన వేదాంత మతాచార్యులు వేదాంత మతబోధను సక్రమ మార్గమున నలవడునట్లు చేసి ప్రస్తుత దుస్థితిని మాన్పిన నేగాని దేశమును మతమును బాగుపడఁజాలదు. వేదాంత మతమును గురించి కొంతయైనను వ్రాయకఁ దప్పినదని కాదు. మన మతసోదరులు వేదాంత మతగురువులను ధిక్కరించువలయునని నాయభిప్రాయముఁ గాదు. మతగురువులను మాత్రమెప్పుడును మఱువక నాదరించ వలసినదనియే నాముఖ్యాభిప్రాయము. అయినను ప్రస్తుత మాలవడియున్న మతముల యొక్కయు నాగరికతను మాత్రము నిర్మూలింపక మన మతము బాగుపడఁజాలదు. బాగుపడక బోయిన పోనిండు. సంఘవినాశకరమని కూడఁ జెప్పవలసి యున్నది. సద్గురువుల నాశ్రయించవలయును. అట్టి వారలనే మతముల యందుంచ వలయును. పానాది దుర్గుణములందు వర్జింపఁ జేయవలయును. అట్టివారికి మన సంఘసోదరులుఁ దోడ్పడవలయును. మతగురువుల మతోద్ధరణ ప్రోత్సాహ ప్రవాహమునకు మన మడ్డుగట్టలమై యెప్పుడును నిలువఁజనదు. గురువుల కెంతైన నుపబలముగానుండి పనిచేయుట మన విధియని జెప్పక మానఁజా

లను. వారు బూనుప్రతి సముద్యమమునకును మనము తగు పోషణ భారమును నిర్వహించి తీరవలయును. అట్లు చేయకున్న మతగురువులు మాత్ర మేమి జేయఁ గలుగుదురు? శిష్యులు చేయవలసిన బాధ్యతలను శిష్యులు గమనించి వివేచనా శక్తితో యన్యోన్య సహకారులయి పనిజేయక మతోద్ధరణ కార్యము లొక్కటియును నెఱవేఱఁజాలదు. రథముపై దేవునుంచియు నందరును లాగినంగాని రథము కదులనట్లు మనసంఘమెల్ల నాదరించక మతాచార్యులను మతముల యందుంచి నఁ బ్రయోజన మేమాత్రముండఁజాలదు. విజయము లెందును వాటియంతట యవి సామాన్యముగ సమీపమునకు రాఁజాలవు. మతోద్ధరణ విజయము నందవలెననినచో మతగురువులును మతసేవకులును, మతమునందుఁగల శ్రీమంతులును గలసి పనిజేసినఁగాని కాఁజాలదు. ధనత్యాగము, శరీరత్యాగము నని రెండువిధముల త్యాగవిభేదములుఁ గలవు. ధనత్యాగ మనగా శక్తికి మించని ధనమును మతోద్ధరణమునకు దానము చేయుట శరీరత్యాగమనగా వేతనములను దీసికొనక సతిశ్రద్ధతో మతాభివృద్ధికార్యములనుఁ జేయబూనుట మతోద్ధరణమునకుఁగాని ఇకనేకార్యమునకుఁగాని ధనమును కార్యనిర్వాహకులు (సేవకులు)ను ముఖ్యము. ఎన్నిబలములుండినను దైవబలముండి తీరవలయును, ఏది యెటులున్నను గురువులను మంచి మార్గము లందుండునట్లు చేయుట ప్రజల పనియును, ప్రజలను మంచి మార్గమున నడుపఁ గలుగుట గురువుల పనియు

ను నయి యున్నయది. ఇది మనమతమునందు జరుగవలసిన మార్పులలో మొదటి దనుటకు సందియము లేదు.

సహకారము.

మాటలెన్నియైననుఁ జెప్పవచ్చునుగాని మాటలు విచ్చవలయునన్న నెవరికినిఁ గష్టతరముగా నుండుననుటలో సంశయము లేదు. ఇతరసంఘములలో నాయాసంఘమునకుఁ జెందినవారిలో నుండు ధనికులు సాంఘికుల నుద్ధరించుటకుఁ దోడ్పడుచుండుట మనముఁ జూచుచున్నారము గాని మన సంఘమునం దావిషయమున నన్నిటి కన్నను మిగుల వెనుకఁబడి యున్నారమని జెప్పుటలో నతిశయోక్తి లేదు. సంఘమునందు బీదకుటుంబముల వారికి ధనికులు తగువిధానముల ననుసరించి సాయమాచరించి వారినున్నతస్థితికిఁ దెచ్చుట ముఖ్యావశ్యకము. ఈసాంఘికాభివృద్ధికిఁ జేయఁదగు మార్గములను మనము పార్శీలనుండి నేర్చుకొనవలసి యున్నది.

పార్శీవారు (బ్యాంకులను) నిర్మించియు, విద్యార్థుల కుచితవేతనముల నొసంగియు, వర్తకము చేయువారికిఁ జౌకవడ్డీలకు ధనమిచ్చియుఁ దమ జాతిని యభివృద్ధిలోనికిఁ దెచ్చుకొనుచున్నారు. పార్శీసంఘమునకుఁ జేరిన త్యాగపురుషుఁడగు నొక మహానుభావుఁడు వారి సంఘమువారి విద్యాభివృద్ధికిగాను కోటిరూప్యములను దానము చేసెను. ఇదియెంతటి పరిపూర్ణ మతాభిమానమో తలపోయుఁడు. వారి మతప్రేమకును స్వార్థత్యాగ బుద్ధికిని యెంతనికొని యాడిననుఁ దీరదు. ఇదియునుఁగాక మార్వాడీలలో సంఘమునం దొకఁ

డు నష్టపడినయెడల వారికి సంఘములోని భాగ్యవంతు లందరును జేరి యుచితముగఁ గొంతధనమొసంగి దానివలన వ్యాపారాభివృద్ధిఁ గావించుకొమ్మని దెల్పునాచారముఁ గలదు. అట్లు వాఁడు మూఁడుసారులు చెడిపోవువరకునుఁ గూడ సంఘమువారు యాదరింతురు. ఇట్టి యుదారబుద్ధి మనలోని ధనికులకుఁ బుట్టిననాఁడు మన సంఘ మితరసంఘములకుఁ దీసిపోక నున్నతిఁ గాంచఁగలదు. మనలోని ధనికులగు వ్యాపారస్థులు తదితరులయం దిట్టి విశ్వాసమును జూపుదురుగాత యని కోరుచున్నాఁడను. అంతయేల! నిట్టి యుపకారము లేకున్నను మనలో నేంతపని మీఁద తానునకు మూఁడు దమ్మిడీలు ధర్మముని యెత్తిపెట్టుట యాచారముగలదు. దానినైనను వ్యాపారస్థులు సంఘాభివృద్ధికై వినియోగించినచో నెన్నియో కార్యములు జయప్రదముగ నెఱవేఱఁగలవు. ఆధర్మ ధనమంతయును దుర్వ్యయము పాలగుచున్నందులకు దుఃఖించ వలసియున్నది. దీనిని గురించి యనేక విషయములను వ్రాయవలసి యుండుటచే ముందొక గ్రంథరూపమున వెలువరింపఁ దలంపుగలిగి యింతటితో విరమించితిని. ఈవిషయమును గురించి సంఘజనులును నిర్మలమానసమున సభలలో చర్చించి తగు యాలోచనఁ గావించి యట్టి ధర్మధనమును సంఘమున కుపయోగపడునట్లు చేయఁగలరని మిక్కిలి కోరుచున్నాఁడను.

దైవభక్తి

మనకుఁగాని ప్రయత్నము లెన్ని యాచరించిననుఁ గడకు ఫలితము మాత్రము దైవాధీనము, దైవమును

మనము స్వాధీన మాచరించుకొనవలయుననిన ధనము వెచ్చించుట వలనను, విద్యనేర్పుట వలననుఁ బ్రయోజనములేదు. దైవవశీకరణము లేనిదియే కార్యముఁగాని నెఱవేఱఁజాలదు. అందులకై మనము సదానిర్మలమైన మనస్సుఁ గలవారమై యథాశక్తిని దైవమును స్మరించుచు నే కార్యమునుగాని ప్రారంభింపవలయును. ‘నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం సురాస్సైనికాః, స్వర్గో దుర్గమనుగ్రహః ఖలు హరేః ఐరావణో వారణః, ఇత్యాశ్చర్య బలాన్వితోఽపి బలభిద్భగ్నః పరైస్సంగరే, తద్వ్యక్తం నను దైవమేవశరణం ధిగ్ధిగ్వృథాపౌరుషమ్’ బృహస్పతి గురువుగాఁ గలిగియు, వజ్రమాయుధమయ్యును, దేవతలు సేనలయ్యును, తనకు పాలకుడు శ్రీహరియైయుండియును, స్వర్గలోకమే పాళెపట్టుగా నుండియు, నయిరావతము వాహనముగాఁ గలిగియు, దైవబలము లేనివాఁడు త్రిలోకాధినాథుండగు దేవేంద్రుడే రణమునఁ బారిపోవలసిన వాఁడయ్యెను’ అను నార్యోక్తి ననుసరించి మనమెన్ని పురుషకారము లాచరించినను దైవబలము లేక నేకార్యమును నెఱవేఱఁజాలదు. కావున మన కులదైవమగు శ్రీరామలింగ చౌడేశ్వరీదేవిని త్రిసంధ్యలయందు నుపాసనము చేయుచుండవలయును. అట్టి మహాతల్లినిఁ దలఁపకఁ జేయు కార్యమెట్టిదైనను ఫలంబునందఁ జాలదు. ‘ఉపాధ్యాయాన్ దశాచార్యః ఆచార్యాణాం శతంపితా, సహస్రంతు పితౄన్ మాతా, గౌరవేణాతిరిచ్యతే.’ అని మనువు తెల్పియున్నాఁడు. పదుగురుపాధ్యాయులకంటె నొకగురువును, నూర్గురు గురువులకంటె నొకతం

ద్రీయు, వేయిమంది తండ్రులకంటె నొకతల్లియు గౌరవవిష
యమున నధికులని చెప్పిన చొప్పున మనమాతా పితృలకన్న
నెంతయో యధికమగు మత మాతయగు శ్రీచౌడేశ్వరీదేవిదీవె
నలును సంపాదించుకొనుట మనసంఘమునకు ముఖ్యావశ్యక
ము. అన్నిటికన్నను హెచ్చుగ మన సంఘమున దైవభక్తి
దృఢతరముగా నుండవలయును. దైవభక్తియనిన నూరక క
నులుమూసికొని ప్రార్థించుటలుఁగాదు. బలులొసంగి మన
యీప్సితార్థములం గోరుటలునుగాదు. 'ఆత్మవత్సర్వ భూ
తాని' అను శృతిననుసరించి తనప్రాణమెట్లోతమకెట్లు సుఖ
ముఁ గలుగవలయునని కోరుదుమో, అట్లే సకల భూతము
లందును గలుగునట్లుఁ గోరుచు నొకరికపకార మాచరించక
నిహపర కార్యముల కనుకూలమాచరించు మనుటయే ము
ఖ్యమగు భక్తికి ప్రయోజనము అట్టి భక్తి మనసంఘమునం
దలపడుటకుఁ దగినయోచనలం గావించుట మన సంఘములోని
పెద్దల ముఖ్యకార్యమై యున్నది.

సభలు - పత్రికలు.

ఏకార్యమునకైనను ప్రస్తుతకాలమున ప్రచారమునకుఁ
దేవలయుననిన సభలును, పత్రికలును ముఖ్యసాధనములయి
యున్నవి. పూర్వకాలమునఁ బత్రికలుండియే మన సంఘము
బాగుపడినదా? ఇపుడు మాత్రమేమి సనువారుఁగూడ మన
లో లేకపోలేదు. కాని ఆకాలమునకు నీకాలమునకు మార్పు
లనేకములు గలిగి యున్నయవి. అప్పుడు మనరు స్వదేశరాజు
ల పరిపాలన ముండినది. ఏకులమైనను వారి యాజ్ఞాను సారము

వర్తించుచుండినది. రాజాజ్ఞ మీఱుట పాపమేగాక మీఱిన
వారికిందగు శిక్షనొసంగుటకు రాజున కధికారముగలదు. రాజు
కేవలధర్మ పరాయణుడై నిష్పక్షపాతముగ రాజ్యమును బాలిం
చుచుండెడివాడు. అట్టి దినములుఁ గడచిపోయినవి. రాజ్యము
లు పరదేశవాసుల పాలనమునకులోఁ బడినవి. మన దేశము,
కులము, మతము ననినవారికి గిట్టక నున్నప్పుడు మనకులమున
కయి వారుచేయఁగల యభివృద్ధియేమియు లేదనుట నిర్వివా
దాంశము. ప్రపంచ మానవ నాగరీక మెల్లెడలను వెల్లివిరి
యుచున్నయది. గంటకువేల ప్రకటనలఁ జేయు పత్రికలును
తదనుగుణముగ ముద్రించు ముద్రాక్షరశాలలును దేశమెల్లెడ
ల నిండిపోయి యున్నవి. ఈదిన మిచ్చటఁ జరిగిన విషయము
రేపు యెన్నియో వేలయోజనముల దూరమందుఁ గల విదేశ
ములలో మారు మ్రోగుచున్నయవి. ఇట్టి పరివర్తనకాలము
నఁ బూర్వమువలె మనము నూతన విధానముల ననుసరించక
పోయినచో మన మితరకులముల ముందు ముందునకు వచ్చుట
మిగుల కష్టము. కష్టమేమి? ముందునకు రాఁజాలము. ప్ర
స్తుతము మన యాంధ్రదేశమునను ద్రవిడదేశముననుఁ గొన్ని
దేవాంగకుల పత్రికలు వెలువడుచున్నమాట నిజమే కాని
యయ్యవి సక్రమముగ సాగుట లేదన వలసి వచ్చినందులకుఁ
గుందుచున్నాఁడను. పత్రికాధిపతులు సమర్థులుగాక యట్లు
న్నవని నేఁదలఁచినట్లు నాసోదరులెన్నుదురేమో! యటుగాదు.
సంఘముయొక్క ప్రోత్సాహము తగినంత లేక యట్లున్నవని
నాముఖ్యాభిప్రాయము. సంఘముయొక్క తోడ్పాటులేకనే

సంస్థయుఁ బాగుపడఁజాలదని యిదివరకనేక సారులు వ్రాసి
యు మరియొకసారి యావాక్యమునే చెప్పవలసియున్నది.

సభ లిదివర కొకటిగాని మన దేవాంగవంశమందు జ
రుగ కుండుటయు మిగులఁ జింతనీయము. నాయకులు కొందరె
న్నియో సారులు సభలకై యత్నించియు సంఘసాయము చా
లినంత లేమిచే నాగిపోయియున్నవి. గాన అట్టి యుద్యమమా
రంభించిన వారికి సంఘము తగుప్రోత్సాహముఁ జేయకఁ
దప్పదు. పత్రిక వలన సభలకును, సభలవలనఁ బత్రికలకును
నభివృద్ధి కలుగుచుండుట మనమనుదిన వార్తాపత్రికల వలన
వినుచుఁ గనుచునే యున్నారము. కావున మనసంఘ మభివృ
ద్ధిఁ జెందవలయుననిన సభలును, పత్రికలును ముందు బాగు
పడవలసి యున్నవి.

ము గిం పు

సోదర సోదరీమణులారా!

నాకుఁదోచిన వివిధవిషయములను వ్రాసియున్నాఁడను
గాని నాకుఁగల మతవిశ్వాసమునజనించిన వేగిరపాటు వలనను
తన్మయత్వము వలనను చెప్పిన వాక్యములే మరలమరల ననే
క చోటుల వ్రాసియుండుటలు పాఠకులు చూడకనుండరు. ఇ
న్ని వ్రాసియు మరల నే వ్రాసియున్న విషయములనే యాచరిం
పవలసియున్నదని నాకుఁ దోఁచిన సంగతులను మరల సంకీర్ణ
ముగ బ్రబోధింపనెమకట్టి నాయుల్లంబునఁగల వివిధాభిప్రాయ
ములను విశ్రమోలం దెలిపి ముగింపవలయునని తలచి నాలు
గుమాటల వ్రాయ సాహసించుచున్నాఁడను. సాధారణముగ
మన శరీరము జబ్బుపడినపుడు జబ్బునకుఁగల కారణములను

దెలిసికొనుటకు వైద్యులు వారిబుద్ధినెల్లను వినియోగించియే
వ్యాధికిఁ దగిన యౌషధ మావ్యాధి కొసంగునట్లు, మతమున
నున్న పెద్దలు సంఘమున కుదాహరించియున్న రోగమును గు
రించి యందులకుఁదగు నౌషధములను నిర్ణయింప వలయు
నని కోరుచున్నాఁడను. కొందఱు యీపని ప్రారంభించిన నగు
నో కాదోయని ప్రారంభింపకనే యుందురు. అదెప్పుడును దగ
నిపని కొన్నికార్యములలో మనము సంతుష్ట హృదయులమై
మనవలననే జయింపఁబడిన పనియును, కాని కార్యములను గు
రించి దైవమిట్లు చేసినాఁడనియును, యనుకొను చుండుట మన
[illegible]వినని సంగతిగాదు, మనుష్య యత్నమున నెంతచేయఁ ద
గునో యంతయు నాచరించుట మనవిధి. అంతకు పై దైవాధీ
నము. మనజీవిత దినములలో నేయుద్యమమందైనను చేరక
మన మొకదినమైననుఁ గడుపఁగలమా? గడుపఁజాలము. అది
సముద్యమ మయినను లేక దురుద్యమ మయినను కాకమాన
దు. ఇట్లు మనజీవిత చక్రము దిరుగుచుండు దినములలో ప్రతి
వారును వారివారి కర్మఫలానుసారముగా కీర్త్యపకీర్తులకు లో
నుగావలసి యుండును. ఇట్టి కీర్త్యపకీర్తులు మన కనేకవిధము
లఁగాఁ జెందుచుండును. ఒక్కఁడొనర్చు మహత్కార్యమువల
న మఱొక్కనికిఁ గీర్తి జెందుటయు, నట్లే యితరుని వర్తన
వలన దుష్కీర్తి యావరించుటయును లోకమునందు తఱ
చుగఁ దటస్థించుననుటకుఁ దగినకారణాంతరము లనేకము లు
న్నవి. మనమెక్కడ? మనమతమును బాగుచేయుట లెక్కడ
యని నిరుత్సాహమును జెందఁగూడదు. మతవిషయములలోఁ
మర్మములనెల్ల మనము వ్రాయఁగలమా! యనియట్లు వ్రా

యంగడంగక నుండుటయు మంచిపనికాదు. లోపములు
మానవులుగాని, పనులుగాని లోకముననుండఁజాలవు. 'ప్రమా
దోధీమతామపి' యను నార్యోక్తి నిందునుగురించి చెప్పిన
దే. వేమనసైతము, 'అప్పులేనివాఁడె యధికసంపన్నుండు.
ప్పులేనివాడు, ధరను లేడు, గొప్పలేనిబుద్ధి కొంచెమైపోను
యని చెప్పియున్నాఁడు. కాబట్టి వెనుకనేదో యాక్షేప
రావచ్చునని కార్యమాలోచింపకయును, కార్యమును ప్రా
భింపఁ బూనకయు నుండుట మానవధర్మముఁగాదు. కా
యేమాత్రమును నిరుత్సాహమును జెందక కార్యమునకు వ
డంజవైచి ప్రారంభించుట ముఖ్యావశ్యకము. మతము
వంటిది. మతమును బోషింపమి మానవధర్మము కాదు. మత
హమాచరించినవాఁడు మాతృద్రోహి యనక తప్పదు. ఇ
కాముష్మిక సుఖములనెల్లను మతమునందు మన ఋష్యాదు
క్యపరచి యున్నారట. అట్టి మతమును మనము ప్రేమి
యందలి సారమును గ్రహించి మనతోబాటు మతస్థుల
నున్నతస్థితికిఁ దెచ్చుటకు మన మెల్లకాలములయందును జ
దవస్థనంది యభివృద్ధికిఁ దేవలయును. ముఖ్యముగ నిం
విషయమును జెప్పవలసి యున్నది. ప్రస్తుతము మనమత
రణ భారము శ్రీమంతు లెవ్వరును దలంచుట లేదు. అ
వలన నేకార్యమును దలపెట్టినను కొనసాగక యథోగతిస
న్న యవి. మతాభిమానులెల్లరును నావచనములలోని
లలను గ్రహించి మతసంఘములను స్థాపించి మతాభివృ
ంచి శాశ్వతానంద మనుభవింతురుగాక యని యింతటి
విరమించుచున్నాఁడను.

END OF TITLE